www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

- వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని మోదీ
- రూ.413 కోట్లతో చర్లపల్లి రైల్వే టెర్మినల్ ఏర్పాటు



## జనవరి 6న చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభం

**హైదరాబాద్, జనవరి 2 (వార్త వేదిక సూర్య):** చర్లపల్లి రైల్వే టెర్మినల ప్రారంభోత్సవం తేదీ ఖరారైంది. జనవరి 6వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా రైల్వే టెర్మినల్‌ను ప్రారంభించనున్నారు. రూ.413 కోట్లతో ఏర్పాటు చేసిన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను గతేడాది డిసెంబర్ 28 ప్రారంభించేందుకు దక్షిణ మధ్య రైల్వే అధికారులు మిగతా 2లో..

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 71 | శుక్రవారం | 03, జనవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## రాజకీయ నాయకులకు నిజాయితీ ఉండటం లేదు

- అన్నా వర్సిటీలో అత్యాచార ఘటనలో న్యాయ పోరాటం ఏదీ..?
- బాధితులకు న్యాయం చేయాలన్న తపనే లేదు...
- నిరసనలతో మీడియా దృష్టిని ఆకర్షించడమే రాజకీయ నాయకుల పని
- రాజకీయ పార్టీల తీరుపై మండిపడ్డ హైకోర్టు
- పోలీసుల తీరుపై, రాష్ట్రంలో పరిణామాలపై మద్రాస్ హైకోర్టు ఆగ్రహం



**చెన్నై,జనవరి2(వార్త వేదిక సూర్య):** అత్యాచార ఘటనలో న్యాయం చేయాలన్న డిమాండ్ పక్కకు పోయి, రాజకీయ మిగతా 2లో..

## జడ్జిల నియామకాలను వెంటనే చేపట్టండి

- పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ



**కోల్‌కతా, జనవరి 2 (వార్త వేదిక సూర్య):** పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ రాష్ట్రంలోకి చొరబాట్లకు కేంద్ర ప్రభుత్వం ముఖ్య పాత్ర పోషిస్తున్నదని విమర్శించారు. అందుకే బంగ్లాదేశీయుల చొరబాట్లను బీఎస్ఎఫ్ అనుమతిస్తున్నదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానిది 'నీచమైన బ్లూప్రింట్' అని మండిపడ్డారు. బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లు బెంగాల్‌లో శాంతికి విఘాతం కలిగిస్తోందని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఇటీవల ఆరోపించారు. మిగతా 2లో..

## చిన్మోయ్ కృష్ణదాస్‌కు దక్కని బెయిల్

- 11 మంది లాయర్ల బృందం ప్రయత్నాలు విఫలం



**ఢాకా,జనవరి2(వార్త వేదిక సూర్య):** దేశ ద్రోహం నేరారోపణతో బంగ్లాదేశ్‌లో అరెస్టయి జైల్లో ఉన్న హిందూ సాధువు చిన్మయ్ కృష్ణదాస్‌కు ఊరట లభించలేదు. ఆయన బెయిల్ పిటిషన్‌ను చటోగ్రామ్‌లోని కోర్టు తిరస్కరించింది. బెయిల్ కోసం 11 మంది లాయర్ల బృందం ప్రయత్నించినప్పటికీ అది ఫలించలేదు. బంగ్లాదేశ్‌లోని చటోగ్రామ్ మెట్రోపాలిటన్ మిగతా 2లో..











## నలుగురికి మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలు

జనవరి 17న రాష్ట్రపతి భవన్‌లో ప్రదానం

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అందజేత

- క్రీడా అవార్డులు ప్రకటించిన కేంద్రం
- డి.గుకేశ్, హర్మన్‌ప్రీత్ సింగ్, ప్రవీణ్ కుమార్, మను బాకర్‌ల ఎంపిక
- అర్జున అవార్డుకు 32మంది, ద్రోణాచార్య అవార్డుకు ఐదుగురి ఎంపిక
- అర్జున అవార్డుల్లో తెలుగమ్మాయిలు దీప్తి, యర్రాజీలకు చోటు



**న్యూఢిల్లీ,జనవరి2(వార్త వేదిక సూర్య):** క్రీడా రంగంలో విశేష ప్రతిభకనబరిచిన క్రీడాకారులను అవార్డులతో కేంద్రం గౌరవించింది. భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలకు నలుగురిని ఎంపిక చేసిన కేంద్రం.. అర్జున అవార్డుకు 32మందిని, ద్రోణాచార్య అవార్డుకు ఐదుగురిని ఎంపిక చేసింది. భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2024 ఏడాదికి గాను నలుగురు క్రీడాకారులను ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలకు ఎంపిక చేసింది. చెస్ విభాగంలో డి.గుకేశ్, మిగతా 8లో..

## దీప్తి జువాంజికి అర్జున అవార్డు

పారిస్ ఒలంపిక్స్‌లో బ్రాంజ్ మెడల్ కైవసం



**హైదరాబాద్,జనవరి2(వార్త వేదిక సూర్య):** తెలంగాణ అమ్మాయి దీప్తి జువాంజికి అర్జున అవార్డ్ వరించింది. దీప్తితో పాటు మరో తెలుగు యువతి అర్జున అవార్డుకు ఎంపిక అయ్యింది. విశాఖకు చెందిన అథ్లెట్ జ్యోతి యర్రాజి కూడా అర్జున అవార్డ్‌కు ఎంపికయ్యింది. వరంగల్ జిల్లా కల్లెడ గ్రామానికి చెందిన దీప్తి.. 2024లో పారిస్ వేదికగా జరుగిన పారాలింపిక్స్‌లో బ్రాంజ్ మెడల్ దక్కించుకున్న విషయం తెలిసిందే. మిగతా 8లో..

## తెలంగాణలో క్రీడాకారులకు ప్రోత్సాహం

దీప్తి జివాంజికి సీఎం రేవంత్ అభినందనలు

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):** తెలంగాణ అమ్మాయి, పారిస్ పారాలింపిక్స్ పతక విజేత దీప్తి జివాంజి అర్జున అవార్డుకు ఎంపికైన సందర్భంగా దీప్తి



జివాంజికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శభాకాంక్షలు తెలిపారు. పారాలింపిక్స్‌లో భారత్ తరఫున కాంస్య పతకం సాధించిన తెలంగాణ యువ అథ్లెట్, వరంగల్ జిల్లా ముద్దుబిడ్డ దీప్తి జీవాంజి విశిష్ట క్రీడా పురస్కారం అర్జున అవార్డు 2024కు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. అంతర్జాతీయ, జాతీయ క్రీడల్లో సత్తా చాటే యువ క్రీడాకారులను మిగతా 8లో..



## నేడు ఈడీ ముందుకు ఐఏఎస్ అరవింద్‌కుమార్

**హైదరాబాద్, జనవరి 2 (వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ రేసింగ్ కేసులో విచారణకు రావాల్సిందిగా మాజీ మంత్రి కేటీఆర్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌కు ఈడీ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా శుక్రవారం ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ఈడీ ముందు విచారణకు హాజరు కావాల్సి ఉంది. అయితే విచారణకు సంబంధించి ఈడీకి ఐఏఎస్ అధికారి తాజాగా లేఖ రాశారు. రేపు విచారణకు హాజరు కాలేనని లేఖలో అరవింద్ కుమార్ పేర్కొన్నారు. విచారణకు హాజరయ్యేందుకు కొంత సమయం ఇవ్వాలని ఐఏఎస్ అధికారి కోరారు. మరి అరవింద్ కుమార్ లేఖపై ఈడీ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి. మరోవైపు ఇదే కేసులో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి ఈరోజు ఈడీ ముందు విచారణకు హాజరు కావాల్సి ఉంది. అయితే ఈడీ విచారణకు ఆయన డుమ్మా కొట్టారు. ఫార్ములా ఈ రేస్ కేసును దర్యాప్తు జరుపుతున్న జాయింట్ డైరెక్టర్‌కు బీఎల్ఎన్ రెడ్డి మెయిల్ చేశారు. విచారణకు రావడానికి తనకు మరింత సమయం కావాలని ఆయన కోరారు. బీఎల్ఎన్ రెడ్డి మెయిల్‌కు ఈడీ అధికారులు సానుకూలంగా స్పందించారు. తిరిగి ఎప్పుడు విచారణకు రావాలో తెలుపుతామని బీఎల్ఎన్ రెడ్డికి మిగతా 2లో..

## రైతు భరోసాపై షరతులా..?

- సీఎం రేవంత్‌రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత ఫైర్



**హైదరాబాద్, జనవరి 2 (వార్త వేదిక సూర్య):** రైతు భరోసా పథకానికి షరతులు, నిబంధనలు విధిస్తూ సీఎం రేవంత్ రెడ్డి అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా పథకం అమలుకు నిబంధనలను పెట్టడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. రైతులకు షరతులు విధించడమేంటని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ప్రభుత్వాన్ని అడుక్కోవాలా అని నిలదీశారు. ఎటువంటి నిబంధనలను విధించకుండా బేషరతుగా రైతులందరికీ రైతు భరోసా నిధులను మిగతా 2లో..

## బిసిల పేరుతో కవిత రాజకీయ డ్రామా

ముందు బిసికి పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలి

పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్



**హైదరాబాద్,జనవరి2(వార్త వేదిక సూర్య):** కవిత రాజకీయంగా తన ఉనికిని కాపాడుకోవడం కోసం బీసీలపై కపట ప్రేమను ప్రదర్శిస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ పాలనలో బీసీలను అడుగడుగున అణగదొక్కి.. ఇప్పుడు బీసీ జపం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించిన్నట్లుగా ఉందని విమర్శించారు. బీసీ ధర్నా చేయాలని నిర్ణయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బీసీలకు బీఆర్ఎస్ పాలనలో చేసిన అన్యాయాలపై సమాధానం చెప్పిన తర్వాత, ధర్నా చేయాలన్నారు. ఈ మేరకు పలు ప్రశ్నలతో ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన కవిత బీసీల పేరిట కపట నాటకం మొదలు మిగతా 2లో..



## ఖజానా ఖాళీ చేసిన బిఆర్ఎస్

ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా వస్తుంది

పార్టీ కార్యకర్తల భేటీలో మంత్రిపొన్నం

**సిద్దిపేట,జనవరి2(వార్త వేదిక సూర్య):** పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ బలోపేతం కోసం కార్యకర్త స్థాయి నుంచి ప్రతి మిగతా 2లో..



## ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతులు

**యాదాద్రి భువనగిరి,(వార్త వేదిక సూర్య):** మన బియ్యానికి విదేశాల్లో గిరాకీ పెరుగుతున్నది. అక్కడి ప్రభుత్వాలు దిగుమతికి ప్రాధాన్యం ఇస్తున్నాయి. దీంతో యాదాద్రి జిల్లా నుంచి ఫిలిప్పీన్స్ దేశానికి బియ్యం ఎగుమతి కానున్నాయి. ఈ మేరకు బియ్యం పంపించడానికి జిల్లాలోని మిగతా 2లో..



## బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో అవకతవకలు

- ప్రశాంత్ కిశోర్ ఆమరణ నిరాహార దీక్ష

**పట్నా,జనవరి2(వార్త వేదిక సూర్య):** ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఇటీవల బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఆ పరీక్షలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత రెండు వారాలుగా బీపీఎస్సీ అభ్యర్థులు తీవ్ర ఆందోళనలు చేపడుతున్నా, మిగతా 2లో..




## రైతుబంధు సాయంపై కాలయాపన

- రైతులను తగ్గించేలా కసరత్తు సరికాదు
- కెసిఆర్ హయాంలో రైతులందరికీ న్యాయం
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి వేముల

**నిజామాబాద్,జనవరి2(వార్త వేదిక సూర్య):** సంక్రాంతి నుంచి రైతుభరోసా అమలు చేస్తామన్న రేవంత్ సర్కారు మీనమేషాలు లెక్కిస్తూ రైతులను దగా చేసే ప్రయత్నాల్లో ఉందని మాజీమంత్రి వేముల ప్రశాంత రెడ్డి విమర్శించారు. ఏడాదిగా రైతుబంధును ఆపేసిన కాంగ్రెస్ తీరుపై మిగతా 2లో..

## పెరిగిన గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఓట్లు

- రెండు విడతల్లో 3,41,313 మంది నమోదు

**నిజామాబాద్,జనవరి2(వార్త వేదిక సూర్య):** ఈ ఏడాది మార్చిలో నిర్వహించనున్న కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికకు ఓటర్ల సంఖ్య భారీగా మిగతా 2లో..

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి

## 14 నుంచే రైతు భరోసా పంపిణీ

- రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించే యోచన
- అసలుసిసలు సాగుదారులకే సాయం
- కేబినేట్ సబ్ కమిటీలో మరోమారు చర్చ



**హైదరాబాద్,జనవరి2(వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయబోయే రైతు భరోసా పథకంపై కేబినెట్ సబ్ కమిటీ గురువారం చర్చించింది. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు అధికారులు హాజరై, రైతు భరోసా విధివిధానాలపై చర్చించారు. సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితి పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది. రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములు గుర్తించనున్నారు. మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# చిన్మోయ్ కృష్ణ దాస్‌కు దక్కని బెయిల్

(మొదటి పేజీ తరువాయి)

సెషన్స్ కోర్టులో 30 నిమిషాల పాటు ఈ బెయిల్ పిటిషన్‌పై వాదనలు జరిగాయి. చిన్మయ్ అరెస్ట్ అనంతర పరిణామాలను దృష్టిలోపెట్టుకొని గురువారం న్యాయస్థానం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. కాగా.. ఈ కేసు తీవ్రత దృష్ట్యా ప్రస్తుతానికి ఆయనకు బెయిల్ ఇవ్వలేమని కోర్టు తేల్చిచెప్పింది.బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ ప్రచారకర్తగా పనిచేస్తున్న చిన్మయ్ కృష్ణదాస్ గతేడాది నవంబరులో చిట్టగాంగ్‌లో జరిగిన ఓ ర్యాలీలో పాల్గొన్నారు. అక్కడ బంగ్లా జాతీయజెండాను అగౌరవ పరిచారనే అభియోగాలపై 2024 నవంబరు 25న పోలీసులు ఆయనను అరెస్టు చేశారు. అనంతరం జైలుకు తరలించారు. ఆయన తరఫున వాదనలు వినిపించేందుకు ఓ న్యాయవాది ప్రయత్నించగా.. అతడిపై ఆందోళనకారులు దాడి చేశారు. మరో సీనియర్ న్యాయవాది కేసును టేకప్ చేయగా.. ఆయనపైనా బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో చిన్మయ్ కేసును వాదించేందుకు ఎవరూ ముందుకు రాలేదు. చివరకు చిన్మయ్ భాగస్వామిగా ఉన్న సమ్మిళిత సనాతన జాగరణ్ జోటే అనే సంస్థ.. 11 మందితో లాయర్ల బృందాన్ని ఏర్పాటుచేసింది. హిందూ సాధువు చిన్మోయ్ కృష్ణ దాస్ బంగ్లాదేశ్‌లో నెల రోజులకు పైగా జైలులో ఉన్నారు. ఈ క్రమంలో కూడా ఆయనకు మళ్లీ షాకింగ్ న్యూస్ వచ్చింది. గురువారం చిట్టగాంగ్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి కోర్టులో విచారణ జరిపి ఆయన బెయిలును తిరస్కరించారు. దీంతో చిన్మయ్ దాస్ మరికొంత కాలం జైల్లోనే ఉండాల్సి ఉంటుంది. బెయిల్ విచారణ సమయంలో 11 మంది న్యాయవాదులతో కూడిన బెంచ్ విచారణలో పాల్గొన్నా కూడా, చిన్మోయ్ కృష్ణ దాస్‌కు బెయిల్ లభించలేదు. అంతకుముందు డిసెంబర్ 11న బంగ్లాదేశ్ కోర్టు దాస్ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను విధానపరమైన లోపాల కారణంగా తిరస్కరించింది. ఇది చాలా బాధాకరమైన వార్త అని కోల్‌కతా ఇస్కాన్ వీపీ రాధా రామన్ అన్నారు. ప్రపంచం మొత్తం దీన్ని గమనిస్తోందన్నారు. కొత్త సంవత్సరంలో చిన్మయ్ ప్రభుకి స్వేచ్ఛ లభిస్తుందని అందరూ ఆశించారని పేర్కొన్నారు. అయితే 42 రోజుల తర్వాత కూడా ఈరోజు విచారణలో ఆయన బెయిల్ తిరస్కరించబడింది. బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆయనకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. చిన్మోయ్ కృష్ణ దాస్‌పై బంగ్లాదేశ్ జాతీయ జెండాను అగౌరవపరిచినట్లు ఆరోపణలు పెడుతూ దేశద్రోహం కేసు నమోదు చేయబడింది. ఈ కేసులో ఆయన తరఫున న్యాయవాది అపూర్వా కుమార్ భట్టాచార్జీ నేతృత్వంలో బంగ్లాదేశ్ న్యాయవాదులు వాదిస్తున్నారు. 2024 నవంబర్ 25న ఛటోగ్రామ్‌లోని హజ్రత్ షాజలాల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి చిన్మోయ్ కృష్ణ దాస్‌ను అరెస్టు చేసిన తరువాత, బంగ్లాదేశ్ న్యాయవాదుల బృందం ఈ కేసును విచారిస్తోంది. చిన్మోయ్ కృష్ణ దాస్ అరెస్టు తరువాత 2024 నవంబర్ 25న చటోగ్రామ్‌లోని న్యాయస్థానం ఆయనపై దేశద్రోహం కేసులో విచారణ ప్రారంభించారు. ప్రస్తుతం ఆయన జైలులో ఉన్నప్పటికీ, ఆయన తరఫున న్యాయవాదులు బెయిల్ కోసం అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం ఛాతీ నొప్పి కారణంగా న్యాయవాది చిన్మోయ్ కృష్ణ దాస్ కార్డియాలజీ విభాగంలో చేరారు. ఛాతీ అస్వస్థత కారణంగా జనవరి 2న చిట్టగాంగ్ కోర్టులో దేశద్రోహం కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న చిన్మోయ్ కృష్ణ విచారణకు ఆయన హాజరుకాలేదు. చిన్మయ్ దాస్ అరెస్టైన్న, దాస్ బంగ్లాదేశ్ జాతీయ జెండాను అవమానించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారని ఆయనపై వచ్చిన ఆరోపణల గురించి ఢాకా పోలీసులు తెలిపారు. చిన్మయ్ దాస్‌పై బీఎన్పీ మాజీ నేత ఫిరోజ్ ఖాన్ కూడా ఈ ఆరోపణలు చేశారు. అక్టోబర్ 25న చిట్టగాంగ్‌లో హిందూ సంఘాల ర్యాలీ జరిగిందని ఖాన్ ఆరోపించారు. అక్కడ చిన్మోయ్ దాస్, మరో 18 మంది వ్యక్తులు బంగ్లాదేశ్ జాతీయ జెండాను అగౌరవపరిచారని అన్నారు. అయితే ఆ సమయంలో బీఎన్పీ నేతగా ఉన్న ఫిరోజ్ ఖాన్ పార్టీ ఆరోపణలు చేసిన కొద్ది రోజులకే బీఎన్పీ నుంచి బహిష్కరించబడ్డారు.

## జడ్జిల నియామకాలను వెంటనే చేపట్టండి

(మొదటి పేజీ తరువాయి)

అలాగే ఓటు బ్యాంకు కోసం బంగ్లాదేశీయులకు సంబంధిత పత్రాలను టీఎంసీ అందజేస్తున్నదని, వారి చొరబాట్లకు సహకరిస్తున్నదని బీజేపీ విమర్శించింది. కాగా, గురువారం అధికారులతో సమావేశం సందర్భంగా సీఎం మమతా బెనర్జీ ఈ ఆరోపణలపై స్పందించారు. రాష్ట్రాన్ని అస్థిరపరిచేందుకు బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లను కేంద్ర బలగాలు అనుమతిస్తున్నాయని ఆరోపించారు. కేంద్రం 'నీచమైన బ్లూప్రింట్' అమలు చేస్తున్నదని విమర్శించారు. 'వివిధ ప్రాంతాల నుంచి బెంగాల్‌లోకి చొరబాట్లను బీఎస్‌ఎఫ్ అనుమతిస్తోంది. మహిళలను చిత్రహింసలకు గురిచేస్తోంది. సరిహద్దులను టీఎంసీ కాపాడటం లేదు. సరిహద్దు మా చేతుల్లో లేదు. కాబట్టి చొరబాట్లను టీఎంసీ అనుమతించిందని ఎవరైనా ఆరోపిస్తే, అది బీఎస్‌ఎఫ్ బాధ్యత అని నేను ఎత్తి చూపుతా' అని అన్నారు. సరిహద్దుల్లో చొరబాట్ల గురించి రాష్ట్ర పోలీసులతోపాటు కేంద్రం వద్ద కూడా సమాచారం ఉందని మమతా బెనర్జీ తెలిపారు. డీజీపీ రాజీవ్ కుమార్‌తోపాటు స్థానిక వర్గాల నుంచి తనకు సమాచారం అందిందని చెప్పారు. దీని గురించి కేంద్రానికి ఘాటుగా లేఖ రాస్తానని అన్నారు. అలాగే చొరబాట్లను బీఎస్‌ఎఫ్ అనుమతించే ప్రాంతాలను గుర్తించి దర్యాప్తు చేయాలని డీజీపీని ఆదేశిస్తున్న స్పష్టం చేశారు. కాగా, పొరుగున ఉన్న బంగ్లాదేశ్‌లో శాంతి నెలకొనాలని ఆశిస్తున్నట్లు మమతా బెనర్జీ తెలిపారు. 'మాకు శత్రుత్వం లేదు. కానీ గూండాలను ఇక్కడకు అనుమతిస్తున్నారు. వారు నేరాలకు పాల్పడి సరిహద్దు దాటి తిరిగి వస్తున్నారు. ఈ చొరబాట్లను బీఎస్‌ఎఫ్ అనుమతిస్తోంది. ఇందులో కేంద్రం పాత్ర కూడా ఉంది' అని అన్నారు. బెంగాల్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు ఆజ్యం పోసే ప్రయత్నం ఎవరైనా చేస్తే నిరసనలు తప్పవంటూ కేంద్రాన్ని హెచ్చరించారు.

## రైతుబంధు సాయంపై కాలయాపన

(మొదటి పేజీ తరువాయి)

రైతుల్లో జోరుగా చర్చ జరుగుతున్నదని అన్నారు. రుణమాఫీకి రైతుబంధు డబ్బులను ఉపయోగించి, ఇప్పుడు ఏదైనా కాలక్షేపం కబుర్లతో కాలయాపన చేస్తోందన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు పథకంలో తీసుకురానున్న మార్పులపై సర్వత్రా ఆందోళన నెలకొన్నదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చినట్లు అందరికీ పెట్టుబడి సాయం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

రైతుబంధు పథకంలో మార్పులకు సిద్ధమైన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎవరికి అన్యాయం చేసినా బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదన్నారు. కుటుంబం యూనిట్‌గా అమలు చేయాలని చూస్తున్నది. అలాగే, ఎన్ని ఎకరాలు ఉన్నా లేదా ఏడు ఎకరాలకు మాత్రమే ఇవ్వనున్నట్లు చెబుతున్నారు. పైగా రైతుల నుంచి సెల్ఫ్ డిక్లరేషన్ తీసుకోవాలని యోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నదని అన్నారు. వీటన్నిటిపైనా వివరణ ఇవ్వాలన్నారు. కేసీఆర్ హయాంలో ఉమ్మడి జిల్లాలోని 5 లక్షల మందికి పైగా రైతులకు పెట్టుబడి సాయం అందించామని అన్నారు. రెండు సీజన్లలో కలిపి రూ.వెయ్యి కోట్ల దాకా రైతులకు లబ్ది చేకూరింది. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పెట్టుబడి సాయం ఆగిపోయింది. వానకాలంలో ఇవ్వకుండా ఎగ్గొట్టిన రేవంత్ సర్కారు.. యాసంగికి సంబంధించి సంక్రాంతికి ఇస్తామని చెబుతున్నదని మండిపడ్డారు..పసుపు పంట సాగు చేసే వారికి ఏదాది కాలం గడిచి పోతున్నది. 9 నెలల పసుపు పంటను సాగు చేసే వారికి ఏ ప్రాతిపదికన రైతుభరోసా అందిస్తారో తెలియడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రూ.2 లక్షల్లోపు పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ సర్కారు నాలుగు విడతల్లో కలిపి కొంత మంది రైతులను మాత్రమే రుణ విముక్తులను చేసిందని అన్నారు. చాలామందికి ఇప్పటికీ మాఫీ జరగలేదని అన్నారు. దీనిపై కప్పదాటు వ్యవహారం సాగిస్తోందని వేముల మండిపడ్డారు. సగం మందికి మొండిచేయి చూపించారు. సాంకేతిక కారణాలను చూపి చాలా మందికి రుణమాఫీ ఎగ్గొట్టారు. కుటుంబంలో ఒకరికే రుణమాఫీ అంటూ సగానికి ఎక్కువ మందిని పక్కకు జరిపింది. తాజాగా రైతుభరోసా పథకం అమలులోనూ ఇదే అప్రస్తుత విధానం కనిపిస్తుండడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. రెండు పంట సీజన్లలో కలిపి ఏడాదికి రూ.15 వేల చొప్పున సాయం అందిస్తామని ఉండగా, ఇప్పటికీ చిల్లి గవ్వ అందలేదని గుర్తు చేశారు. రైతు డిక్లరేషన్ పేరిట అనేక వరాలు కురిపించి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ.. అమలులో మాత్రం విఫలమైందన్నారు.. రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ అని చెప్పి కొంత మందికే మాఫీ చేసి చేతులు దులుపుకున్నదన్నారు. రైతుబంధు పథకం అమలు చేయకుండా రైతులను దారుణంగా మోసగించింది. రైతుబంధు కింద ఇస్తున్న రూ.5 వేలను రూ.7,500కు పెంచి రైతుభరోసా పథకం తీసుకొస్తామని హామీ ఏదాది దాటినా అమలు కాలేదు. రెండు సీజన్లకు సంబంధించి పెట్టుబడి సాయం ఎగ్గొట్టిన ప్రభుత్వం.. సంక్రాంతి నుంచి ఇస్తామని ప్రకటించింది. రైతుభరోసా విధివిధానాల ఖరారుపై సర్కారు దృష్టి సారించినా అవి ఏమిటో చెప్పడం లేదన్నారు. అందరికీ పెట్టుబడి సాయం ఇస్తారా? లేక కొందరికే ఇస్తారా? అన్నది తేల్చాలన్నారు. ప్రస్తుతం యాసంగి మొదలై రెండు నెలలు గడిచినా రైతుభరోసాపై స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో ఇటీవల శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చలో బీఆర్ఎస్ ప్రభుత్వ తీరును ఎండగట్టింది.

రైతుబంధు డబ్బులు ఇవ్వకపోవడాన్ని ఎత్తిచూపింది. రైతుభరోసాపై అసెంబ్లీలో అలుముకున్న అనుమానాలను బీఆర్ఎస్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సాంకేతిక అంశాలతో పాటుగా శాస్త్రీయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. అయితే రైతుభరోసాను అందరికీ వర్తింపజేయాలని వేముల డిమాండ్ చేశారు.

# రైతు భరోసాపై షరతులా..?

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురువారం నాడు తన నివాసంలో జరిగిన బోధన్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి కూడా దరఖాస్తులను స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని అన్నారు. ఇప్పటికే ప్రజా పాలన దరఖాస్తుల పేరిట ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించిన విషయాన్ని గుర్తు చేసిన ఎమ్మెల్సీ కవిత ఇంకెన్ని దరఖాస్తులు తీసుకుంటారని ప్రశ్నించారు. రైతులను వ్యవసాయం చేసుకోనిస్తారా లేదా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ తిప్పలు పెడుతారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. కేసీఆర్ రైతాంగాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకున్నారని, కానీ ఈ కాంగ్రెస్ నాయకులు రైతాంగాన్ని కుదేలు చేస్తున్నారని అన్నారు.

రైతు భరోసాకు షరతులు, నిబంధనలు పెట్టి పెట్టుబడి సాయాన్ని ఎగవేసే ప్రయత్నం చేస్తున్నారని ఎండగట్టారు. రైతు సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని అన్నారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేక ఏర్పడిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఏడాది పాలనలోనే కాంగ్రెస్ పార్టీ తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకుందని తెలిపారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అన్యాయం చేస్తున్నదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి చేతులెత్తేశారని, దాంతో ప్రజలు ఆ పార్టీ నాయకులపై గుర్రుగా ఉన్నారని తెలిపారు. మహిళలకు నెలకు రూ 2500 ఇస్తామని, 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలకు స్కూటీలు ఇస్తామని, కళ్యాణ లక్ష్మీ కింద తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసిందని ధ్వజమెత్తారు. రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు రైతు భరోసాకు షరతులు విధించే ప్రయత్నిస్తూ దగా చేస్తున్నారని చెప్పారు. హామీల అమలుపై ప్రతీ ఒక్కరు గళమెత్తాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు లేవనెత్తి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని అన్నారు. ముఖ్యంగా గతంలో కేసీఆర్ అమలు చేసిన పథకాలు, కార్యక్రమాల వల్ల కలిగిన ప్రయోజనాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని వివరించారు. త్వరలో స్థానిక సంస్థలు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా నడవాలని సూచించారు. కేసీఆర్, తాము అండగా ఉంటామని, స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ సమావేశంలో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా ఫాతిమా, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 14 నుంచే రైతు భరోసా పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

జనవరి 5 నుంచి 7 వరకు దరఖాస్తులు తీసుకునే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతు భరోసాను చెల్లిస్తామన్న ప్రభుత్వం.. నాలుగో తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకోనుంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఛైర్మన్‌గా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబులు సభ్యులుగా ఏర్పాటైన ఉపసంఘం ఇప్పటికే పలు దఫాలుగా సమావేశమై చర్చించింది. రైతు భరోసా పంపిణీపై కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ పథకం అమలు విధి విధానాల కోసం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ.. గురువారం నాడు కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో రైతు భరోసాకు సంబంధించి మంత్రివర్గ సభ్యులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రైతు భరోసా ఎవరికి ఇవ్వాలి.. ఎంతమేర భూమికి ఇవ్వాలి.. ఈ పథకానికి సంబంధించిన నిధులు రైతుల ఖాతాల్లో ఎప్పటి నుంచి జమ చేయాలి.. అనే అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో పంట పండించే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని చర్చించారు. అలాగే.. రైతు భరోసా కోసం రైతుల నుంచి అప్లికేషన్స్ తీసుకోవాలని నిర్ణయించారు. జనవరి 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయించారు. అయితే, ఈ తేదీలను ఇంకా ఖరారు చేయలేదు. ఇక జనవరి 14వ తేదీన సంక్రాంతి పర్వదినం సందర్భంగా.. రైతుల ఖాతాల్లో రైతు భరోసా పథకం నిధులు జమ చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

# పెరిగిన గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఓట్లు

(మొదటి పేజీ తరువాయి)

పెరిగింది. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో కలిపి 2019 ఎన్నికల్లో 1.96 లక్షల మంది గ్రాడ్యుయేట్లు ఓటర్లుగా నమోదు చేసుకోగా.. ఈ సారి రెండు విడతల్లో 3,41,313 మంది ఎన్ రోల్ చేసుకున్నారు. వీరిలో 2,18,060 మంది మేల్ గ్రాడ్యుయేట్స్ ఉండగా, ఫిమేల్ గ్రాడ్యుయేట్లు 1,23,250 మంది, థర్డ్ జెండర్ గ్రాడ్యుయేట్లు ముగ్గురు ఉన్నారు. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో కలిపి టీచర్ ఎమ్మెల్సీ ఓటర్లు 25,921 మంది నమోదు చేసుకున్నారు. వీరిలో పురుషులు 16,364 మంది, స్త్రీలు 9,557 మంది ఉన్నారు. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో ఓటరు నమోదుకు సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 6 వరకు అవకాశం కల్పించారు. డిసెంబర్ లో మరో చాన్స్ ఇచ్చారు. కొత్తగా ఏర్పడిన 15 జిల్లాల పరిధిలోని 271 మండలాల్లో ఎన్ రోల్ మెంట్ జరిగింది. ఎమ్మెల్సీ క్యాండిడేట్లుగా పోటీ చేయాలనుకుంటున్న వారు 'మిస్డ్ కాల్' క్యాంపెయిన్ నిర్వహించారు. ప్రత్యేకంగా టీమ్?లు ఏర్పాటు చేసి.. గ్రాడ్యుయేట్ల నుంచి డిగ్రీ మెమో, ప్రొవిజనల్స్, ఓటరు ఐడీ సేకరించి ఆన్ లైన్ లో అప్లై చేయించారు. ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే అత్యధికంగా కరీంనగర్ జిల్లాలో 1,62,464 మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 46,409 ఓటర్లు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 67,738 మంది, ఉమ్మడి మెదక్ జిల్లాలో 64,702 మంది నమోదయ్యారు. కొత్త జిల్లాల వారీగా చూస్తే అత్యధికంగా 69,657 మంది ఓటర్లతో కొత్త కరీంనగర్ జిల్లా మొదటి స్థానంలో ఉంది. 2,420 మందితో జయంశంకర్ భూపాలపల్లి జిల్లా(కాటారం, మల్హర్ రావు, మహాదేవ్‌పూర్, పలిమెల, ముత్తారం మండలాలు) చివరి స్థానంలో ఉంది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 25,921 మంది టీచర్లు అప్లై చేసుకున్నారు. ఇందులో అత్యధికంగా కరీంనగర్ జిల్లాలో 4,020 మంది ఉండగా, నిజామాబాద్ జిల్లాలో 3,529 మంది, సిద్ధిపేట జిల్లాలో 3,052 మంది నమోదు చేసుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అతి తక్కువగా 81 మంది నమోదు చేసుకున్నారు.

## ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతులు

(మొదటి పేజీ తరువాయి)

నాలుగు మిల్లులు అంగీకరించాయి. మిల్లుల నుంచి కాకినాడ పోర్ట్ వరకూ బియ్యాన్ని లారీలో పంపిస్తారు. అక్కడి నుంచి ఫిలిప్పీన్స్‌కు తరలిస్తారు. బియ్యం కోసం గతేడాది ఫిలిప్పీన్స్ దేశం.. సర్కారును సంప్రదించింది. దీంతో ఆ దేశంతో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ అప్పట్లోనే చర్చించారు. బియ్యంలో నూక 5 శాతానికి మించకుండా ఎగుమతి చేయాలని ఆ దేశం కోరడంతో రాష్ట్రం నుంచి లక్ష టన్నుల బియ్యం ఎగుమతికి ప్రభుత్వం ఓకే చెప్పింది. పౌరసరఫరా శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ సమావేశం ఏర్పాటు చేసి ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతి చేసే విషయంలో మిల్లర్లతో చర్చలు జరిపారు. జిల్లాలోని కాదంబరీ, యాదాద్రి, మల్లికార్జున, విద్య మిల్లుల్లోని బియ్యాన్ని లారీల ద్వారా కాకినాడ పోర్టు వరకూ తరలిస్తారు. అక్కడి నుంచి ఓడల ద్వారా ఫిలిప్పీన్స్‌కు పంపిస్తారు. 10 వేల టన్నులను ఫిలిప్పీన్స్‌కు పంపించడానికి ఓకే చెప్పాయి. అయితే సీఎంఆర్‌కు 25 శాతం నూకను ప్రభుత్వం అంగీకరించేది.. ఇప్పుడు 5 శాతం నూకతోనే బియ్యం పంపిం చాల్సి ఉంటుంది.

# జనవరి 6న చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాట్లు చేశారు. అయితే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందడంతో కార్యక్రమం వాయిదా పడింది. మాజీ ప్రధాని మృతి కారణంగా వారం రోజులపాటు కేంద్ర ప్రభుత్వం సంతాప దినాలు ప్రకటించింది. ఈ మేరకు కార్యక్రమం వాయిదా పడింది. అయితే తాజాగా జనవరి 6వ తేదీన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డి నేరుగా పాల్గొనగా.. ప్రధాని మోదీ మాత్రం వర్చువల్‌గా హాజరై రైల్వే టెర్మినల్‌ను ప్రారంభిస్తారు. అయితే రెండు నెలల్లో మొత్తం నాలుగు సార్లు టెర్మినల్ ప్రారంభోత్సవం వాయిదా పడడం రైల్వే వర్గాలను తీవ్రంగా నిరాశపరిచింది. మరో కొత్త తేదీ ప్రకటించడంతో ఈసారైనా ఎలాంటి అవాంతరాలూ లేకుండా కార్యక్రమం జరగాలని రైల్వే అధికారులు, తెలంగాణ వాసులు కోరుకుంటున్నారు. జనవరి 6న చర్లపల్లి టెర్మినల్ ప్రారంభమైతే సుమారు 50 వేల మంది ప్రయాణికులకు మోక్షం లభిస్తుంది. గంటల తరబడి ట్రాఫిక్ సమస్య నుంచి వారికి విముక్తి కలుగుతుంది. చర్లపల్లి వద్ద ప్రస్తుతం 26 రైళ్లు ఆగుతుండగా.. ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే ప్రతిరోజూ 50 రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. దీంతో వేగంగా గమ్య స్థానాలకు వెళ్లే అవకాశం ఉంటుంది. రైల్వే అధికారులు ప్రస్తుతం ఇక్కడ 2 ఎంఎంటీఎస్ ప్లాట్‌ఫాంలతో కలిపి మొత్తం 9 ప్లాట్‌ఫాంలు, 6 ఎస్కలేటర్లు, 2 ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేశారు. అలాగే ప్రయాణికుల కోసం ఉచిత వైఫైసౌకర్యం కల్పించేందుకు ప్రణాళికలు రచించారు. వెయిటింగ్ ఏసీ, నాన్ ఏసీ హాల్స్, ఫుడ్ కోర్టులు, రెస్టారెంట్లు, రిజర్వేషన్ కౌంటర్లు, టికెట్ కౌంటర్లు వంటివి సైతం సిద్ధం చేశారు. ఇది ప్రారంభమైతే హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వేస్టేషన్లపై ప్రయాణికుల భారం తగ్గనుంది.

# నేడు ఈడీ ముందుకు ఐఏఎస్ అరవింద్‌కుమార్

(మొదటి పేజీ తరువాయి)

ఈడీ అధికారులు చెప్పారు. మరోవైపు ఈనెల 7న హాజరుకావాల్సిందిగా మాజీ మంత్రి కేటీఆర్‌కు కూడా ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. అయితే బీఎల్ఎన్ రెడ్డి, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ విచారణకు దుమ్మా కొట్టిన నేపథ్యంలో మరి కేటీఆర్ కూడా విచారణకు హాజరవుతారా లేదా అనేది సస్పెన్స్‌గా మారింది. కాగా.. ఫార్ములా ఈ రేసింగ్ కేసులో అవకతవకలు జరిగాయని.. భారీగా నిధుల మళ్లింపు జరిగిందని నిర్ధారించిన ఏసీబీ ముగ్గురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డిని చేర్చుతూ ఏసీబీ కేసు ఫైల్ చేసింది. ఏసీబీ కేసు నమోదు చేయడంపై కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఏసీబీ కేసును కొట్టివేయాల్సిందిగా హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేయగా.. న్యాయస్థానంలో కేటీఆర్‌కు ఊరట లభించింది. మొదటి రెండు సార్లు జరిగిన విచారణలో గత ఏడాది డిసెంబర్ 31 వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దంటూ హైకోర్టు ఆదేశించింది. తాజాగా డిసెంబర్ 31న జరిగిన విచారణలో కేటీఆర్‌ను ఎలాంటి అరెస్ట్ చేయవద్దంటూ పోలీసులను ఆదేశిస్తూ.. తీర్పును రిజర్వ్ చేసింది హైకోర్టు. అలాగే ఏసీబీ కేసుపై కేటీఆర్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. నూతన సంవత్సరం మొదటి రోజు ఈ కేసుపై మాట్లాడిన ఆయన న్యాయస్థానాలపై తనకు నమ్మకం ఉందని అన్నారు. న్యాయస్థాన తీర్పుపై తాను కూడా వెయిట్ చేస్తున్నట్లు తెలిపారు. ఏసీబీ కేసు లొట్టపీసు కేసు అంటూ వ్యాఖ్యలు చేశారు. తనను అరెస్ట్ చేయాలని రేవంత్ సర్కార్ పట్టుబట్టి కూర్చుందంటూ మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు.

# బిసిల పేరుతో కవిత రాజకీయ డ్రామా

(మొదటి పేజీ తరువాయి)

పెట్టారని విమర్శించారు. పదేండ్లు బీసీలను పట్టించుకోకుండా.. ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తోందని ꠰÷ర్?అయ్యాడు. 'బీసీలకు అన్యాయం చేసి గొంతు కోసింది బీఆర్ఎస్ పార్టీ. లిక్కర్ స్కాంలో మరకంటించుకున్న కవిత దాన్ని పోగొట్టుకోవడానికి బీసీ డ్రామా చేస్తుంది. ఫస్ట్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా బీసీ నేతకు అవకాశం ఇవ్వండి.. తర్వాత ధర్నా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బీసీలకు పెద్దపీట వేస్తుందనడానికి నిదర్శనం నాకు పీసీసీ చీఫ్‌గా పదవి ఇచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం బీసీ సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటున్నం.వారికి మరింత ప్రయోజనకరంగా ఉండేలా సలహాలు, సూచనలు ఇవ్వాల్సింది పోయి ధర్నా చేపట్టడం దురదృష్టకరం. బీసీల అభివృద్ధి కోసం పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన చర్యలు, ప్రస్తుతం ఏడాది కాంగ్రెస్ ప్రజా పాలనలో చేపట్టిన చర్యలపై కవిత బహిరంగ చర్చకు సిద్ధమా' అని పీసీసీ చీఫ్ సవాల్ చేశారు.

## ఖజానా ఖాళీ చేసిన బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

ఒక్కరు కష్టపడి పనిచేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశర చేశారు. వ్యవసాయం, రైతు సంక్షేమం కోసం రూ.30 వేల కోట్లు కేటాయించామన్నారు. కేబినెట్ సబ్ కమిటీలో రైతు భరోసాపై నిర్ణయం తీసుకుంటాం. సంక్రాంతికి రైతు భరోసా, త్వరలోనే కొత్త రేషన్ కార్డులు వస్తాయి. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పారదర్శకంగా ఉంటుంది. నిజమైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తం. కార్యకర్తలకు అందుబాటులో ఉంటా.. నా గెలుపుకు మీరంతా కష్టపడి పనిచేశారు. ఈ ప్రాంతానికి ఏం ఇచ్చిన రుణం తీర్చుకోలేను. ఎంత చేసినా తక్కువే.. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయి.. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలని అన్నారు. ఇప్పటినుంచే వ్యూహాత్మకంగా పనిచేయండి.

# బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో అవకతవకలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వంలో ఎలాంటి కదలిక రాలేదంటూ గాంధీ మైదానంలో ఆయన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రిలిమినరీ పరీక్షను రద్దు చేసి.. మళ్లీ కొత్తగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. పరీక్షలో అవకతవకలకు కారణమైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆందోళనకారుల బృందం సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అమృత్‌లాల్ మీనాను కలిసిన తర్వాత కిశోర్ మీడియాతో మాట్లాడుతూ.. 48 గంటల్లోగా బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, లేదంటే దీక్షకు దిగుతానని అన్నారు. ఆ సమయం ముగిసినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడంతో ఆయన ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. డిసెంబర్ 13న నిర్వహించిన బీపీఎస్సీ కంబైన్డ్ కాంపిటేటివ్ పరీక్ష ప్రశ్నపత్రం లీకైనట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో నిరుద్యోగులు ఆందోళన కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే.

పరీక్షను రద్దు చేసి.. కొత్తగా మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. పరీక్షను రద్దు చేసే ప్రసక్తే లేదని అధికారులు తేల్చి చెప్పారు.

ఈ క్రమంలో ఉద్యోగార్థులు తమ ఆందోళనల్ని ఉద్ధృతం చేయగా.. ప్రశాంత్ కిశోర్ వాళ్లకు మద్దతుగా నిలిచారు.

# రాజకీయ నాయకులకు నిజాయితీ ఉండటం లేదు

(మొదటి పేజీ తరువాయి)

పోరాటాలు తెరపైకి వస్తున్నాయి. ఇలాంటి సందర్భాలపై మద్రాస్ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అన్నాయూనివర్సిటీ ఘటనపై విచారణ సందర్భంగా హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

తమిళనాడు రాజధాని చెన్నైలోని అన్నా యూనివర్సిటీ క్యాంపస్‌లో విద్యార్థినిపై లైంగిక దాడి కేసు ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ కేసు దర్యాప్తులో పోలీసుల తీరు, రాష్ట్రంలో నెలకొంటున్న పరిణామాలపై మద్రాస్ హైకోర్టు గురువారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనను ఒక హెచ్చరికగా భావించకుండా రాజకీయం చేస్తున్నారని మండిపడింది. విద్యార్థినిపై లైంగిక దాడికి నిరసనగా ఆందోళన చేపట్టేందుకు పోలీసులు అనుమతి నిరాకరించారంటూ పట్టలి మక్కల్ కట్చి పార్టీ.. హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ పి.వేల్‌మురుగన్ నేతృత్వంలోని ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ పిటిషన్‌లో రాజకీయ కోణం తప్ప.. బాధితురాలికి న్యాయం చేయాలన్న తపన కనిపించడం లేదని వ్యాఖ్యానించింది. కేవలం మీడియా దృష్టిని ఆకర్షించేందుకు రాజకీయ పార్టీలు నిరసనలను ఉపయోగించుకుంటున్నాయని, అందులో నిజాయితీ ఉండటం లేదని జస్టిస్ వేల్‌మురుగన్ అన్నారు. ఈ సందర్భంగా మీడియాపైనా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి విషయాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. అలాగని, సమస్యలను రిపోర్టు చేయడం సరికాదనడం తన ఉద్దేశం కాదని చెప్పారు. కొన్ని విషయాల్లో మీడియా అనుసరిస్తున్న పద్ధతి సరికాదని వ్యాఖ్యానించారు. ' కులం, మతం, స్త్రీ,పురుష వివక్ష తదితర అసమానతలు కొనసాగుతున్న ఈ కాలంలో జీవించి ఉండటం నాకు సిగ్గేస్తోంది. నిజంగా మనమంతా సిగ్గుపడాలి. గట్టిగా చెప్పాలంటే.. అలాంటి నేరాల్లో మనమంతా సహనిందితులమే' అని జస్టిస్ వేల్ మురుగన్ అన్నారు. అన్నా యూనివర్సిటీలో ఇంజినీరింగ్ చదువుతున్న ఓ విద్యార్థినిపై డిసెంబరు 23న రాత్రి జరిగిన లైంగిక దాడి తమిళనాట తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. తన స్నేహితుడితో కలిసి వర్సిటీ ప్రాంగణంలో మాట్లాడుతుండగా అక్కడికి ఇద్దరు వ్యక్తులు వచ్చి..ఆమె స్నేహితుడిపై దాడికి పాల్పడ్డారు. అనంతరం ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమెను ఫొటోలు తీసి, తమపై ఫిర్యాదు చేస్తే వాటిని సామాజిక మాధ్యమాల్లో పెడతామని బెదిరించారు. ధైర్యం చేసి బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. దీనిని తీవ్రంగా పరిగణించిన మద్రాసు కోర్టు.. ఈ కేసు దర్యాప్తునకు కేవలం మహిళా అధికారులతోనే ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఇప్పటికే ఏర్పాటు చేసింది. అంతేకాకుండా బాధితురాలికి రూ.25 లక్షల మధ్యంతర పరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# శ్రీ చైతన్య పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా క్రీడోత్సవాలు

## క్రీడలు శరీర దారుణ్యానికి ఎంతో దోహదం : ఖమ్మం రిటైర్డ్ సిఐ బాలకృష్ణ

**మొయినాబాద్, జనవరి 02 (వార్తా వేదిక సూర్య):** శరీర దారుణ్యానికి క్రీడలు ఎంత దోహదపడతాయని ఖమ్మం రిటైర్డ్ సిఐ బాలకృష్ణ పేర్కొన్నారు మొయినాబాద్ మండలం లోని శ్రీ చైతన్య పాఠశాలలో హైదరాబాద్ జూన్ 1 యొక్క జోనల్ స్పోర్ట్స్ మీట్ ప్రిన్సిపల్ బాలరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఏసిపి బాలకృష్ణ తో పాటు శ్రీ చైతన్య జిఎం నాగేంద్ర. ఏజీఎం వెంకట్ లు పాల్గొని





ప్రారంభించారు వారు మాట్లాడుతూ.శ్రీ చైతన్య పాఠశాలల హైదరాబాద్ జోన్ వన్ యొక్క జోనల్ స్పోర్ట్స్ మీట్ విద్యా సంవత్సరము -2025 ను ,రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ వేదికగా శ్రీ చైతన్య పాఠశాల సువిశాల ఆహ్లాదకర క్రీడా ప్రాంగణం పేర్కొన్నారు.క్రీడోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన శ్రీ చైతన్య పాఠశాలల జీఎం నాగేంద్ర , డైరెక్టర్స్ శ్రీధర్ , శ్రీ విద్యా , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ బి.కిషన్ , సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. పవన్ కుమార్ రెడ్డి, ఎస్ ఐ నరసింహారావు, మండల విద్యాధికారి కే. వెంకటయ్య , శ్రీ చైతన్య పాఠశాలల హైదరాబాద్ జోన్ వన్ ఏజిఎం పల్లె వెంకట్ , అకాడమిక్ జోనల్ కోఆర్డినేటర్ స్వామి గార్ల కరకమలములచే మంగళ వాయిద్యాల నాద స్వర సవ్వడుల మధ్య జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా ప్రారంభించారు.అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ బి.కిషన్ తన స్వాగతోపన్యాసం చేస్తూ నేటి ఆధునిక పరుగుల ప్రపంచంలో విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు శారీరిక-మానసిక, సర్వాంగీణ వికాసానికి అత్యావశ్యకమని ఆయన అన్నారు. నేటి మనిషి సాంకేతిక అభివృద్ధిలో రాకెట్ పరుగుతో దూసుకెళుతున్నాడు. కానీ శరీరానికి తగిన శ్రమ లేనందున రకరకాల రుగ్మతలతో ఆధునిక మనిషి చతికిల పడిపోతున్నాడు. వీటికి ప్రధాన కారణం మనిషి శరీరానికి సరైన శారీరిక శ్రమ లేకపోవడమే. విద్యార్థి దశలో విద్యార్థికి వ్యాయామంతో కూడిన ఆటలు అతనిలో శారీరిక మానసిక వికాసంతో పాటు నాయకత్వ లక్షణాలను కూడా పెంపొందించి ఒక దృఢమైన వ్యక్తిగా తీర్చిదిద్ది ఆరోగ్యకరమైన సమాజాన్ని క్రీడలు నిర్మిస్తాయని ఆయన ఈ సందర్భంగా ఆయన అన్నారు.స్పోర్ట్స్ మీట్ ఉదయం 10 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు అట్టహాసంగా జరిగింది. ఈ యొక్క స్పోర్ట్స్ మీట్ కార్యక్రమ ప్రసంగంలో ఏజీఎం పల్లె వెంకట్ గత సంవత్సరం సాధించిన విజయాలను అకాడమిక్ అచీవ్ మెంట్స్ ని క్లుప్తంగా వివరించారు( విద్యా పురోగతి) మొయినాబాద్, శంకర్ పల్లి, చేవెళ్ల,కందుకూరు, భువనగిరి, జహీరాబాద్, వికారాబాద్, తాండూర్ వన్, తాండూర్ 2, సంగారెడ్డి, సదాశివపేట శ్రీ చైతన్య యొక్క పాఠశాలల విద్యార్థులు,విద్యార్థినిలు పాలుపంచుకొని వాళ్ల యొక్క ప్రతిభ పాటవాలతో క్రీడా నైపుణ్యాలను చక్కగా ప్రదర్శించి క్రీడా స్ఫూర్తిని చాటారు. క్రీడోత్సవం అద్యాంతం శోభాయ మానంగా సాగింది. ఈ క్రీడోత్సవంలో కోఆర్డినేటర్స్, ప్రిన్సిపల్స్ , డీన్స్ ,ఉపాధ్యాయులు, మరియు సిబ్బంది ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొన్నారు. మొయినాబాద్ పాఠశాల ప్రిన్సిపల్ బాలరాజు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని కార్యక్రమం విజయానికి తోడ్పాటును అందించారు.



## రాజ్యసభ ఎంపీ మందాడి అనిల్ కుమార్ యాదవ్‌కి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు

### - తెలిపిన మొయినాబాద్ యూత్ కాంగ్రెస్ నాయకులు

**మొయినాబాద్,జనవరి 02 (వార్తా వేదిక సూర్య):** మండల యూత్ కాంగ్రెస్ నాయకులు రాజ్యసభ ఎంపీ మందాడి అనిల్ కుమార్ యాదవ్ గారిని మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపడం జరిగింది శాలువా బొకేతో సన్మానించడం జరిగింది ఈకార్యక్రమంలో మొయినాబాద్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిర్దుల విఘ్నేశ్వర్ రెడ్డి,జ్ఞానేశ్వర్ రెడ్డి,విష్ణు వర్ధన్ రెడ్డి,కరుణాకర్ గౌడ్, జగన్, రాజేష్,అభిలాష్,శివ,శశివర్ధన్ రెడ్డి ,వి.నవీన్ చారి,ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కుస్తీ క్రీడాకారుడు సంకీర్తన్ యాదవ్‌ను అభినందించిన కేటీఆర్

**ఎల్ బి నగర్, (వార్త వేదిక సూర్య):** గత వారం తమిళనాడు లో జరిగిన సీనియర్ సౌత్ ఇండియన్ నేషనల్ రెజ్లింగ్ చాంపియన్ షిప్ పోటీలలో చైతన్యపురికి చెందిన తోట సంకీర్తన్ యాదవ్ సిల్వర్ మెడల్ సాధించగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు గురువారం సంకీర్తన్‌ను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పోటీలలో పాల్గొని విజేతగా నిలుస్తూ అంతర్జాతీయ పోటీలలో పాల్గొని దేశానికి, తెలంగాణకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని అయన ఆకాంక్షించారు. జైభవాని




వ్యాయమశాల గొల్లకిడికి అర్జున్ పైల్వాన్ ఉస్తాద్ శిక్షణలో తెలంగాణలో జరిగిన పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన సంకిర్తన్ తెలంగాణ నుండి సీనియర్ సౌత్ ఇండియన్ నేషనల్ రెజ్లింగ్ చాంపియన్షిప్‌కు ఎంపికై అందులో 67 కేజీల గ్రీస్ రోమన్ విభాగంలో పోటాపోటీగా జరిగిన పోరులో సంకీర్తన్ సిల్వర్ మెడల్ సాధించాడు.

## మెట్రో విస్తరణపై స్పష్టత ఇవ్వాలి

### ఎమ్మెల్యే కెపి వివేకానంద డిమాండ్


**హైదరాబాద్,జనవరి2(వార్త వేదిక సూర్య):** మేడ్చల్, శామీర్‌పేట వరకు మెట్రో మార్గం పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించడం ప్రజల విజయమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడారు. ఆయా మార్గాల్లో పనులను మొదటి ప్రాధాన్యంగా పెట్టుకొని పూర్తి చేయాలన్నారు. ఎప్పటిలోపు పూర్తి చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. 'మాజీ సీఎం కేసీఆర్ మార్గంలోనే సీఎం రేవంత్‌రెడ్డి నడవక తప్పదు. మేడ్చల్, శామీర్‌పేట్ వరకు మెట్రోమార్గం పొడిగిస్తూ సీఎం చేసిన ప్రకటనతో అది రుజువైంది. మెట్రో విషయంలోనే కాదు..

జలవనరులు, విద్యుత్ శాఖలోనూ కేసీఆర్ చూపిన మార్గంలో ముందుకు వెళ్లాల్సిందేనన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాయదుర్గం నుంచి శంషాబాద్‌కు ప్రారంభమైన పనులను రద్దు చేసింది. ఆ పనులు మళ్లీ మొదలు పెట్టేందుకు చర్యలు తీసుకోవాలి. సైంటిఫిక్‌గా స్టడీ చేసి పనులు ప్రారంభించిన మెట్రో రూట్‌ను రద్దు చేయొద్దు. ఎలివేటెడ్ కారిడార్‌కు శంకుస్థాపన చేసి ఏడాది కావొస్తున్నా.. ఇప్పటివరకు ట్టటెడు మట్టి కూడా వేయలేదు. ' అని వివేకానంద అన్నారు.

## ప్రయాగ్ రాజ్‌లో మొదలైన కుంభ ఏర్పాట్లు

### అఖాడాల రాకతో సర్వత్రా సందడి వాతావరణం

**లక్నో,జనవరి2(వార్త వేదిక సూర్య):** ప్రయాగరాజ్‌లో జరిగే మహాకుంభమేళాకు సంబంధించి సందడి మొదలయ్యింది.ఈ రోజుల్లో సూర్యోదయానికి ముందే నదిలో స్నానమాచరిస్తారు. స్వాతంత్యానికి ముందు వరకూ అఖాడాలు, నాగ సాధువుల ఆధ్వర్యంలోనే మహా కుంభమేళా జరిగేది..కానీ స్వాతంత్య్రం వచ్చిన తర్వాత ప్రభుత్వా ఆధ్వర్యంలో మహాకుంభమేళా లాంటి ఆధ్యాత్మిక ఉత్సవాలు జరుగుతున్నాయి. అప్పటి నుంచి సాధువుల పాత్ర పరిమితం అయింది. జనవరి 13 భోగి నుంచి ఫిబ్రవరి ఆఖరివారం శివరాత్రి వరకూ ప్రయాగరాజ్ లో జరిగే మహాకుంభమేళాకి దేశం నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్త య్యాయి. ఈ కుంభమేళాలో సాధువులు, సన్యాసులు, అఘోరాలు, నాగ సాధువులు దర్శనమిస్తారు. వీరంతా ఆధ్యాత్మిక జీవితాన్ని సంపూర్ణం చేసుకునేందుకు భౌతిక ఆనందాలను విడిచిపెట్టి మోక్షాన్ని అన్వేషిస్తూ ఆఖరి శ్వాస వరకూ ఉండిపోతారు. మనదేశంలో ఇలాంటి వారు దాదాపు 50 లక్షల మంది వరకూ ఉన్నారని అంచనా. కుంభమేళా లాంటి అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవాల సమయంలో వీరు ఎక్కువగా కనిపిస్తారు.ప్రయాగ్ రాజ్ లో జరగనున్న మహాకుంభమేళాకి అఖాడాల సందడి మొదలైంది. వీరి ప్రవేశంతో మహాకుంభమేళా వేడుకలో మరింత భక్తిపూర్వకంగా మారింది. ఆచార్య మహామండలేశ్వర స్వామి విశ్వాత్మానంద సరస్వతి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగిన యాత్ర గజాననుడి సవారీతో ప్రయాణం ప్రారంభించారు. మొదట గజాననుడి సవారీ తర్వాత ఇతర దేవతల సవారీలు కూడా యాత్రలో చూడొచ్చు. అఖాడా లను చూసేందుకు భక్తులు భారీగా తరలిచ్చారు. 20 మందికి పైగా మహా మండలేశ్వరులు, రెండు వందల మందికి పైగా నాగ సన్యాసులు యాత్రలో పాల్గొన్నారు. యాత్ర చేస్తూ మహాకుంభమేళాకి తరలివెళుతున్న అఘోరాల ఆశీర్వాదం కోసం భక్తులు పోటీ పడ్డారు. యాత్రలో పూలతో అలంకరించిన ఈటెలు ఉన్నాయి...వీటిలో 'సూర్య ప్రకాష్' అనే ప్రత్యేక బ్లలెం ఉంటుంది..ఇది కేవలం ప్రయాగ్‌రాజ్ మహాకుంభ సమయంలో మాత్రమే అఖాడాలు ఆశ్రమం నుంచి బయటకు తీసుకొస్తారు. కుంభమేళాలో నాగ సాధువులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తారు. వీరి జీవన శైలి మిగిలిన ప్రజల



కన్నా పూర్తి భిన్నంగా ఉంటుంది. సనాతన ధర్మాన్ని రక్షించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తారు. దుస్తులు, బంధాలను త్యజించి మనసుతో శరీరాన్ని శాసిస్తారు. నిరంతరం ధ్యానంలో ఉంటారు. బ్రహ్మచర్యం పాటిస్తారు. జనావాసాలకు దూరంగా ఉంటారు. అందుకే కుంభమేళా లాంటి ప్రత్యేక సమాయాల్లో గుంపులుగా తరలివచ్చే వీరిని చూసేందుకు భక్తులు పోటీపడతారు. నాగసాధువులు తమ ప్రతిజ్ఞలో భాగంగా కనీసం 12 సంవత్సరాలకు ఒకసారి కుంభమేళాలను సందర్శించాల్సి ఉంటుంది. కుంభమేళా లాంటి ఆధ్యాత్మిక ఉత్సవాల్లో సాధువులు భారీగా పాల్గొనేలా చేయడంలో అఖాడాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. సాధు సంస్థలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు, సనాతన జీవన విధానాన్ని రక్షించేందుకు ఆదిశంకరాచార్యులు ఎనిమిదో శతాబ్దంలో అఖాడాలను స్థాపించారు. ఇప్పుడు కుంభమేళాలో ఎక్కువమంది సాధువులు పాల్గొనేలా చేయడంలోనూ అఖాడాలదే కీలకపాత్ర.

## సిఎంఆర్ కాలేజీ హాస్టల్‌లో రహస్య చిత్రీకరణ

### విద్యార్థుల ఆందోళనపై మహిళా కమిషన్ స్పందన

### సుమోటాగా కేసు నమోదు...

### నివేదిక ఇవ్వాలని కమిషనర్‌కు ఆదేశం

### వార్డెన్‌ను తొలగించామన్న ప్రిన్సిపాల్

**హైదరాబాద్,జనవరి2 (వార్త వేదిక సూర్య):** మేడ్చల్ సీఎంఆర్ కాలేజీలో బాత్రూంలో దశ్యాలను చిత్రీకరించారని బుధవారం విద్యార్థినులు ధర్నాకు దిగిన వ్యవహారంలో వివాదం చెలరేగింది. దీంతో తెలంగాణ మహిళా కమిషన్ సుమోటోగా స్పందిం చింది. కాలేజీ ఘటనపై తక్షణమే నివేదిక సమర్పిం చాలని సైబరాబాద్ కమిషనర్‌కు మహిళా కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. అమ్మాయిల బాత్ రూమ్‌లలో కెమెరాలు పెట్టి 300కు పైగా అశ్లీల వీడియోలు తీసినట్లుగా వచ్చిన మీడియా కథనాలపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. మరోవైపు ఈ ఘటనపై విద్యార్థినిలు, విద్యార్థి సంఘాల నేతలు ఆందోళనకు దిగారు. కళాశాలల చైర్మన్ గోపాల్ రెడ్డి విద్యార్థి సంఘాల నేతలతో చర్చలు జరిపారు. కాగా సీఎంఆర్ కాలేజీ ఘటనపై యాజమాన్యం నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదని మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఫిర్యాదుతో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.మేడ్చల్ సీఎంఆర్ కాలేజీ లేడీస్ హాస్టల్ బాత్ రూమ్‌లో విద్యార్థినుల నగ్న వీడియోలు చిత్రీకరించారని స్టూడెంట్స్ చేస్తోన్న ఆందోళనపై ఆ కాలేజీ ప్రిన్సిపాల్ నారాయణ స్పందించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..విద్యార్థినులు బుధవారం మధ్యాహ్నం తమకు కంప్లైంట్ చేశారని ఆయన తెలిపారు. కుకింగ్ డిపార్ట్‌మెంట్‌లోని కొందరు అనుమానితులను ఇప్పటికే పోలీసులు అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. వార్డెన్ టర్మినేట్ చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారని.. వారి కోరిక మేరకు హాస్టల్ వార్డెన్ ను విధుల నుండి తొలగించామన్నారు. ఈ విషయంలో అండగా ఉంటామని విద్యార్థునులకు హామీ ఇచ్చామని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. హాస్టల్ సీసీ టీవీ ఫుటేజ్ పోలీసులకు




ఇచ్చామని.. పోలీసుల విచారణకు పూర్తిగా సపోర్ట్ చేస్తామన్నారు. ఘటన నుండి హాస్టల్ వార్డెన్ ప్రీతిని మేం తప్పించినట్లు తప్పుడు ప్రచారం జరుగుతోందని.. ఇప్పటికే మేం ఆమెను టర్మినేట్ చేశామని పేర్కొన్నారు. ఈ ఘటనపై ఐదుగురు లేడి సీనియర్ స్టాఫ్‌తో కమిటీ వేసి విచారణ జరిపిస్తున్నామని తెలిపారు. స్టూడెంట్స్ మా పిల్లలతో సమానమని.. వారి భద్రతే మాకు ముఖ్యమన్నారు. నిందితులు ఎవరైనా సరే సీరియస్ యాక్షన్ తీసుకొంటామని స్పష్టం చేశారు. హాస్టల్ బాత్ రూమ్‌లో మొబైల్ ఫోన్లు పెట్టి తమ నగ్న వీడియోలు చిత్రీకరిస్తున్నారంటూ సీఎంఆర్ కాలేజీ విద్యార్థునులు బుధవారం ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. స్టూడెంట్స్‌కు మద్దతుగా విద్యార్థి సంఘాలు రంగంలోకి దిగి.. కాలేజీ ఎదుట ఆందోళన చేస్తున్నాయి. ఈ ఘటనపై దర్యాప్తు మొదలుపెట్టిన పోలీసులు.. హాస్టల్ కుకింగ్ డిపార్ట్‌మెంట్‌లో కొందరిని అదుపులోకి తీసుకున్నారు. వారి మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.






## మల్ రెడ్డి రామ్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

### - కాంగ్రెస్ నాయకులు పల్లె అజయ్ కుమార్

**ఎల్బీనగర్,వార్తా వేదిక సూర్య జనవరి 2:** తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి డెవలప్మెంట్ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి కి గురువారం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె అజయ్ కుమార్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు జాంగిర్ గౌడ్,యూసుఫ్,స్వామి, ఈ నగేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించాలి


**ఎల్ బి నగర్, వార్త వేదిక సూర్య, 02జనవరి:** హయత్ నగర్ జాతీయ రహదారిపై యూ టర్న్‌ల సమస్య వలన ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వెంటనే సమస్య తలేత్తకుండా చూడాలని స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి వనస్థలిపురం టాపిక్ ఇన్స్ పెక్టర్ శ్రీనివాస్ ను కోరారు. హయత్ నగర్ రాఘవేంద్ర హెూటల్ సమీపంలో, వర్డ్ అండ్ డీడ్ స్కూల్ వద్ద ఉన్న



యు టర్న్ లను ఆయన ఇన్స్ పెక్టర్ తో కలసి పరిశీలించారు. ఈసందర్భంగా జాతీయ రహదారిపై పలుచోట్ల యు టర్న్ లు మూసి వేయడం, నిలకడగా జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల వల్ల ప్రజలు అవస్థలు పడుతున్నారని ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్, జాతీయ రోడ్ విస్తరణ అధికారులకు వివరించారు. ట్రాఫిక్ నివారణకు తగుచర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మల్కాజ్ గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, శివశక్తి నగర్ కాలనీ అధ్యక్షులు ఎర్ర శ్రీకాంత్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## డివిజన్ అభివృద్ధికి కృషి చేయాలని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కి వినతి

**ఎల్ బి నగర్, జనవరి 02 (వార్తా వేదిక సూర్య):** బియన్ రెడ్డి నగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ను కోరారు. ఈమేరకు గురువారం ఎంపీని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి వినతి పత్రం అందజేశారు. పలుకాలనీలలో సీసీ కెమెరాలు కొరకు నిధులు మంజూరు




చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అయన కోరారు. డివిజన్ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి, కాలనీలలోని సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలోజాతీయ ఉద్యానవనం డైరెక్టర్ వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు శంకరయ్య గౌడ్, శరత్ కుమార్, విష్ణువర్ధన్ రెడ్డి, పవన్ రెడ్డి, కిషోర్ కుమార్, శ్రీపురం కాలనీ ఫేస్ 2 అధ్యక్షులు కాల్వ శ్రీధర్ రెడ్డి, చిగురింత సికిందర్ రెడ్డి, మెండు పురుషోత్తం రెడ్డి, గోలి ప్రభాకర్ రెడ్డి, గోలి సంజీవరెడ్డి, సత్తు వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన పైప్‌లైన్ లీకేజ్

### - పట్టించుకోని అధికారులు

**తొర్రూరు డివిజన్, జనవరి 02 (వార్తా వేదిక సూర్య):** తొర్రూర్ మున్సిపాలిటీ 2వ వార్డ్ నాగేశ్వరరావు కాలనీ లచ్చన్న ప్లాటు ముందు నల్ల మెయిన్ లైన్ పైపు పలిగి 8 నెలలు కావస్తుంది మున్సిపల్ సిబ్బందికి తెలియపరిచిన పట్టించుకునే నాధుడే లేడు అంటున్నారు కాలనీవాసులు నీళ్లు మురుకులు మరియు పురుగులు వస్తున్నాయి ఆ నీళ్లనే తాగవలసివస్తుంది మాకు వాంతులు



విరోచనాలు అవుతున్నాయి మా వార్డు కౌన్సిలర్ ఇకనైనా స్పందించి తక్షణం ఆ పైపులైను రిపేరింగ్ చేయవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# తెలంగాణలో పంచాయతీ కార్మికులకు అకౌంట్లలో జీతాల పట్ల ప్రభుత్వంపై హర్షం వ్యక్తం చేసిన కారొబార్ దొంతర బోయిన శ్రీనివాస్

**వార్త వేదిక సూర్య జనవరి 02:** గురువారం తెలంగాణలో పంచాయతీ కార్మికులకు అకౌంట్లలో జీతాల పట్ల స్పందించి ఈ సందర్భంగా కరోబోర్ శ్రీనివాస్ ఇప్పటికే బ్యాంకు ఖాతాల వివరాలు సేకరించి పంచాయతీ రాజ్ శాఖ గతంలో గ్రామ పంచాయతీల నుంచి చెల్లింపుల పలు ఇబ్బందులు జనవరి నెల నుంచే అకౌంట్?లో వేతనాలు తీరనున్న సందర్భంగా 48 వేల మంది కష్టాలు పంచాయతీ పారిశుధ్య కార్మికులకు ఇక నుంచి నెలనెలా జీతాలు వారి అకౌంట్లోనే పడనున్న పరిధిలో పంచాయతీరాజ్ శాఖ రాష్ట్రవ్యాప్తంగా పారిశుధ్య కార్మికుల సంతోష వ్యక్తం చేసారు.



బ్యాంకు ఖాతా వివరాలు ఈ నెల నుంచే వారి జీతాలను అకౌంట్లలో జమచేస్తున్న సందర్భంగా నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది. గతంలో వీరికి గ్రామ పంచాయతీల నుంచి జీతాలు ఇచ్చేవారు. దీనివల్ల సమస్యలు తలెత్తేవి. పంచాయతీ కార్యదర్శులు సమయానికి జీతాలు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడేవారు అని. వారి కుటుంబాలను పోషించడం కష్టంగా మారేది. ఇప్పుడు నేరుగా అకౌంట్లోనే డబ్బులు జమకానుండడంతో పారిశుధ్య కార్మికులు ఏండ్లుగా ఎదుర్కొన్న సమస్య పరిష్కారం కానున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తున్నమని అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల వివరాలను పంచాయతీరాజ్ శాఖ సేకరించినట్టు తెలిసింది. వాటిని ఈ- పంచాయత్ వెబ్‌సైట్‌లో నమోదు చేసినట్టు సమాచారం. సీఎం, మంత్రుల సమీక్షల సందర్భంగా స్పష్టమైన సమాచారాన్ని ఉన్నతాధికారులకు వివరణ చేశారు.

ఈ సమస్యల నేపథ్యంలో వారందరి వివరాలు పక్కాగా నమోదు చేయాలని పంచాయతీరాజ్‌శాఖ నిర్ణయించిన సందర్భంగా ప్రభుత్వానికి, పంచాయతీరాజ్ శాఖ మినిస్టర్ సీతక్కకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.

# అన్యాయాన్ని ఎదిరించినందుకు మాపై కేసులు..?

## కోర్టుకు హాజరైన అఖిలపక్ష కమిటీ నాయకులు

**సంస్థాన్ నారాయణపురం వార్త వేదిక సూర్య న్యూస్ జనవరి 2**
గ్రామపంచాయతీ స్థలాలను పరిరక్షించాలని గత కొన్ని సంవత్సరాల నుండి ఉద్యమాలు చేస్తూ అన్యాక్రాంతమవుతున్న గ్రామపంచాయతీ స్థలాలు అంగడి స్థలం పరిరక్షించాలని రాజకీయ అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ధర్నాలు అధికారులకు వినుతులు బందులు చేస్తూ అనేక రూపాలలో పోరాటాలు నిర్వహించటం జరిగింది. దీని పర్యవసానంగా ప్రశ్నించే అఖిలపక్షంపై కావాలని కుట్రపూరితంగా 4 క్రిమినల్ కేసులను పెట్టి కోర్ట్ల చుట్టూ తిప్పుతూ ఇబ్బందులు పెడుతున్న పరిస్థితులు నేడు మన సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జరుగుతుంది. ఇంత జరుగుతున్న వివిధ రాజకీయ పక్షాలు కుల సంఘాలు యువజన సంఘాలు మేధావులు ఆలోచించాలి. అన్యాక్రాంతమవుతున్న అంగడి స్థలం మరియు గ్రామపంచాయతీ స్థలాలను పరిరక్షించవలసిన బాధ్యత గ్రామ ప్రతి పౌరుని పైన ప్రజల పైన ఉంది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి చిలువేరు అంజయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మందుగుల బాలకృష్ణ బిజెపి జిల్లా నాయకులు సూరపల్లి. శివాజీ మాజీ సర్పంచ్ ఏర్పుల అంజమ్మ మాజీ ఎమ్మార్పీఎస్అధ్యక్షులు వలిగొండ యాదయ్య బిఆర్ఎస్ గ్రామ శాఖ తెలంగాణ బిక్షం పేరా రమేష్ మద్ది సంజీవ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.




# విద్యను బోధించి విజ్ఞానాన్ని పెంపొందించిన గురువర్యులు కీ.శే.సురోజు సదానందం సార్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**గుండాల, వార్త వేదిక సూర్య జనవరి 02 :**
గురువారం గుండాల మండల సుద్దాల గ్రామంతో పాటు మండలంలోని పలు గ్రామాల విద్యాభివృద్ధికి కృషి చేసిన రిటైర్డ్ ఉపాధ్యాయులు కీర్తిశేషులు సూరోజు సదానందం సార్ వర్ధంతి సందర్భంగా సుద్దాల గ్రామంలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద నివాళులు అర్పించారు గ్రామస్తులు కుటుంబ సభ్యులు.

ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని ఘన నివాళులు అర్పించి వారు మాట్లాడుతూ సదానందం సారు గుండాల మండలం సుద్దాల గ్రామం విద్య అభివృద్ధికి విద్యార్థుల అభివృద్ధికి చాలా కృషి చేశారని ఆ రోజులలో పేదరికం ఎదిరించి విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించారు పేద విద్యార్థుల విద్య చాలా కృషి చేశారు విద్యాభ్యాసానికి పేదరికం అడ్డు కాదని పేద విద్యార్థులకు చదువు భారం కాదని ఆ రోజులలో నిరూపించి పేద విద్యార్థులకు ఉచిత విద్య అనే నిదానదంతో పేద ప్రజలకు చదువును చాలా దగ్గర చేశారు అని పేర్కొన్నారు అదేవిధంగా సదానందం టీచర్ నడవడిక తెల్లని లాల్చీ పంచతో మంచి నడవడికతో మంచి అభినయంతో విద్యాబోధనలు అందించేవారు అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సదానందం కుమారులు సూరోజు హనుమంతు హరిప్రసాద్ కోడళ్ళు జమున భవాని మనుమండ్లు మనుమరాలు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.



# శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

## స్వాములను సన్మానించి పూజలు చేసిన బత్తుల విప్లవ్ కుమార్

**చౌటుప్పల్, జనవరి 02 (వార్తా వేదిక సూర్య):**
చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డులో ఉన్న శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో గురువారం అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం ఘనంగా జరిగింది. 41 రోజులపాటు అయ్యప్ప స్వామి మాల ధరించి దీక్ష చేపట్టిన అయ్యప్ప స్వాములు గురుస్వాములచే ఇరుముడి కట్టుకుని దేవస్థానంలో ప్రత్యేక పూజలు



చేసి శబరి యాత్రకు స్వాములు బయలుదేరారు. ఈ ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్
గౌడ్ ఇరుముడితో కేరళలోని శబరిమలై యాత్రకు వెళ్తున్న అయ్యప్ప మాలదారులను సన్మానించారు. అయ్యప్ప స్వామి దర్శనంతో క్షేమంగా తిరిగి రావాలని, అయ్యప్ప స్వామి కృపా కటాక్షములు వారికి ఎల్లప్పుడూ ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి తొర్పునూరి నరసింహ గౌడ్, గురు స్వాములు, అయ్యప్ప మాలధారులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పెంచిన హామాలి కూలి రేట్ల జీ.వోను వెంటనే విడుదల చేయాలి

**రామన్నపేట బీజనవరి 2 (వార్తా వేదిక సూర్య):**
సివిల్ సప్లై అమాలి కార్పొరేషన్లు పనిచేస్తున్న అమ్మాలి కార్మికులకు పెంచిన కూలీ రేట్ల జీవోను వెంటనే విడుదల చేయాలిని రామన్నపేట సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు గౌరిగి నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.


తెలంగాణ సివిల్ సప్లై హమాలీలు తమ ఎగుమతి దిగుమతులను పనులను నిలిపివేశారు .నిరవధిక సమ్మెను ప్రారంభించారు. గురువారం రామన్నపేట సివిల్ సప్లై గోదాం వద్ద నిరవధ్ధక సమ్మెకు సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ హామాలి కార్మికులకు మద్దతు తెలుపి మాట్లాడుతూ హామాలి స్వీపర్లకు ,కార్మికులకు రెండు సంవత్సరాలకు ఒకేసారి కూలీ రేట్లు పెంచారు. గత ప్రభుత్వం జీ ,వో విడుదల చేసిందని దాని ప్రకారం జనవరి 20 24 సంవత్సరం నుండి నూతన రేట్లు ఇవ్వవలసి ఉందని అన్నారు. ఈ విషయం గత అక్టోబర్ లో సివిల్ సప్లై కమిషనర్ సమక్షంలో చర్యలు జరిపి రేట్లు పెంచుటకు ఒప్పందం జరిగింది మూడు నెలలు పూర్తి కావస్తున్న నేటికీ ఒప్పందాన్ని అమలు చేయనందుకు సమ్మె అని వ్యార్యమైం దన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐటియూసి మండల నాయకుడు శివరాత్రి సమ్మయ్య ,బండ స్వామి, తోటకూర అంజయ్య ,మోటి నగేష్, ఏనుగ అచ్చాలు, గౌరిగి రవి, పెంటయ్య మోటి వెంకటేష్ ,ఉప్పలయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.









# కొండగడప శివరాం మృతదేవానికి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట, జనవరి 02 (వార్తా వేదిక సూర్య):**
రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన కొండగడప శివరాం ఆత్మహత్య చేసుకొని మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గురువారం గ్రామంలోని వారి ఇంటి వద్దకు వెళ్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ బాలగోని నరసింహ ఎండి అమీర్ జిల్లా నాయకులు ఎస్కే చాంద్ పట్టణ కార్యదర్శి జడ సంతోష్ నాయకులు ఆవుల శ్రీధర్ బొడ్డుఆల్లయ్య నోముల లింగస్వామి కొండగడప చింటూ తదితరులు పాల్గొన్నారు.

# చాంద్ పాషా అంతక్రియలలో పాల్గొన్న మాజీ సర్పంచ్ పాండురంగ నాయక్

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 02 (వార్తా వేదిక సూర్య):**
మండలం లోని. వెంకంబావి తండా గ్రామ పంచాయతీ కార్యదర్శి మమ్మద్ చాంద్ పాషా గారు అనారోగ్యంతో నిన్న ఆరు గంటల సమయంలో ఆసుపత్రిలో



పరమపదించారు. ఈరోజు వారి అంతిమ యాత్ర అంత్యక్రియలు వారి స్వగ్రామం పల్లాల శాలిగౌరారం మండలంలోని స్వగ్రామం వల్లాలలో అంత్యక్రియల్లో పాల్గొన్న వెంకంబావి తండా మాజీ సర్పంచ్ శ్రీ పానుగోత్ పాండురంగ నాయక్, ఈ కార్యక్రమంలో మల్లేపల్లి రాంరెడ్డి, కొర్ర రఘు, పంచాయతీ కార్యదర్శులు వెంకటేష్, లింగస్వామి, వెంకటేష్ పంచాయతీ కార్యదర్శి ,వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ప్రమాదంలో కాలు కోల్పోయిన డ్రైవర్ అశోక్‌ను పరామర్శించిన గ్రామ పెద్దలు

## దాతల సహకారంతో బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందచేత

**ఆత్మకూరు (ఎం),జనవరి 02 (వార్తా వేదిక సూర్య):**
ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన లారీ డ్రైవర్ గట్టు అశోక్‌ను స్థానిక నివాసం దగ్గర పరామర్శించిన గ్రామ పెద్దలు. మన ఆత్మకూరు గ్రామ వ్యాట్సాప్ సభ్యుల సహకారంతో సేకరించగా వచ్చిన నగదు మొత్తం 68000 రూ.లను



బాధిత కుటుంబానికి అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ జన్నాయి కోడె నగేష్, మాజీ ఎంపీటీసీ యాస కవిత బి ఆర్ స్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్,నాయకులు కోరే బిక్ష పతి,మురారి శెట్టి మల్లేశం, పైళ్ల దామోదర్ రెడ్డి, నాతి రాజు, గట్టు శంకర్, కోరే కానుకయ్య,యాస గోవర్ధన్ రెడ్డి లింగయ్య, శ్రీను, మల్లయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

**చౌటుప్పల్,జనవరి 02 (వార్తా వేదిక సూర్య):**
చౌటుప్పల్ పట్టణంలోని బ్రహ్మకుమారిస్ సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన విలువలతో కూడిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను గురువారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో బ్రహ్మ కుమారిస్ సంస్థ నిర్వాహకురాలు స్వర్ణలత అక్కయ్య, సత్యనారాయణ, గుజ్జుల సురేందర్ రెడ్డి, తాడూరి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ సహకారంతో విద్యావాలంటరీకి గౌరవ వేతనం అందజేత

మోటకొండూరు,జనవరి 02 (వార్తా వేదిక సూర్య):
మోటకొండూరు మండలంలోని ముత్తి రెడ్డి గూడెం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉపాధ్యాయుల కొరత ఉండడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విద్యా వాలంటరీనీ ఏర్పాటుకు సహకరించాలని శశిధర్ రెడ్డి ఫౌండేషన్ వారిని కోరగా వెంటనే వారు స్పందించి నాలుగు నెలల గౌరవ వేతనం ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. అప్పటి నుండి గౌరవ వేతనం అందిస్తూనే వస్తున్నారు.జనవరి నెలలో నెలలు పూర్తి కావడంతో ఫౌండేషన్ చైర్మన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి లు పాఠశాలలు వచ్చి చివరి నెల వేతనాన్ని విద్య వాలంటరీ గంధమల్ల మౌనికకు అందజేశారు .ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయురాలు రజిత ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## పిఆర్‌టియుటిఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

### ఆవిష్కరించిన మండల విద్యాధికారి కేతిరెడ్డి రఘురాం రెడ్డి


మోటకొండూరు,జనవరి 02 (వార్తా వేదిక సూర్య):
పిఆర్టియుటిఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం మోటకొండూరులో మండల విద్యాధికారి కె రఘురాం రెడ్డి చేతుల మీదుగా జరిగింది ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ నూతన సంవత్సరం లో విద్యాశాఖకు వన్నెతెచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు కే ఉమా శేఖర్, ప్రధాన కార్యదర్శి శ్రీపతి నరేందర్, రాష్ట్ర



అసోసియేట్ అధ్యక్షుడు కొడపర్తి సోమయ్య, కడారి నర్సిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోకేష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు పట్ల రమేష్, మండల అసోసియేట్ అధ్యక్షుడు గోవర్ధన్ ,మండల కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, నాయకులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నాగరాజు, రమాదేవి, గోపాల్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇక్కుర్తి గ్రామశాఖ ఆధ్వర్యంలో ఆర్థిక సహకారం

మోటకొండూరు,జనవరి 02 (వార్తా వేదిక సూర్య):
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం ఇక్కుర్తి గ్రామంలో కాంగ్రెస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన నీల స్వామి మరియు దొంతిరి భారతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ఇరువురి కుటుంబాలకు5000 రూపాయల, 50



కిలోల బియ్యం అందజేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం మోట కొండూరు మండల అధ్యక్షురాలు బోయిని ఝాన్సీ,గ్రామశాఖ అధ్యక్షుడు చిరబోయిన మల్కయ్య, నాయకులు దడిగె పరుషరాములు, కందుల చిరంజీవి, సిహెచ్ నరసింహులు బోడ రాంనర్సయ్య, కందుల యేసయ్య రేగుల బిక్షపతి, ఓ ఉపేందర్, ఓర్సు కొము రయ్య జాంగిర్ నెల్లుట్ల గణేష్ దశరథ బోయిని నర్సింలుతదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బూత్ కమిటీల ఎన్నిక

చౌటుప్పల్,జనవరి 02 (వార్తా వేదిక సూర్య):
చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 30, 31, 34 బూత్ లకు గురువారం బిజెపి నూతన కమిటీలను స్థానిక కౌన్సిలర్, బిజెపి ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ఎన్నికల అధికారి గోషిక పురుషోత్తం పర్యవేక్షణలో ఎన్నుకున్నారు. 30వ బూత్ అధ్యక్షులుగా గోశిక ధనుంజయ, 31వ బూత్ అధ్యక్షులు చింతకింది సంపత్,



34వ బూత్ అధ్యక్షులుగా గోషిక భావనఋషి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, బిజెపి నాయకులు గోశిక మురళి, భాస్కర్, నోముల రఘునాథ్, బడుగు కృష్ణ, జెల్లా నారాయణ, గోశిక నరహరి, కర్నాటి మోహన్, బడుగు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన మౌలిక సదుపాయాలు అందించే బాధ్యత మాది, మా ప్రభుత్వానిది

చౌటుప్పల్,జనవరి 02 (వార్తా వేదిక సూర్య):
మునుగోడు నియోజకవర్గంలోని చండూరు మండలంలోని బోడంగిపర్తి గ్రామంలోని బీసీ బాలుర గురుకుల పాఠశాలను గురువారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సందర్శించి పాఠశాలను, తరగతి గదులను, స్టోర్ రూమ్ను, వంటగదిని, బాత్రూంలను, డ్రైనేజీని క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాల భవనంలో విద్యార్థులు ప్రశాంతంగా చదువుకునే వాతావరణాన్ని కల్పించడానికి కొన్ని మార్పులకు సూచనలు ఎమ్మెల్యే చేశారు.

విద్యార్థులు చన్నీళ్లతో స్నానం చేస్తున్న సమస్యను అధ్యాపకులు రాజ్ గోపాల్ రెడ్డి దృష్టికి తీసుకురాగానే, త్వరలోనే సోలార్ హీటర్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు పాల్గొన్నారు.











## తెలుగుదేశం పార్టీ పూర్వవైభవం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

### మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ లక్ష్మయ్య

చౌటుప్పల్,జనవరి 02 (వార్తా వేదిక సూర్య):
తెలుగుదేశం పార్టీ కొరకు ప్రతి కార్యకర్త కృషిచేసి పూర్వవైభ తీసుకురావాలని మనవడు నియోజకవర్గం ఇంచార్జ్ అడుగు లక్ష్మయ్య అన్నారు.

గురువారం ఎల్లగిరి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమము ప్రారంభించారు ఈ కార్యక్రమానికి లిమారగోని అశోక్ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా బడుగు లక్ష్మయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సామాన్య మానవులకు గ్రామాలలో ప్రజల సంక్షేమం ప్రజల అభివృద్ధి బాగు కొరకు పనిచేస్తున్నటువంటి తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో మంచి ఆదరణ ఉన్నది ఇప్పటివరకు భారతదేశంలో 95 లక్షల సభ్యత్వ నమోదు జరిగిందంటే అతి బలమైన పార్టీ తెలుగుదేశం పార్టీ కోటికి పైగా సభ్యత నమోదు కార్యక్రమానికి లక్ష్యంగా పెట్టుకున్న తెలుగుదేశం పార్టీ ఇట్టి కార్యక్రమానికి చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు లిసుంకరి జంగయ్య గౌడ్ పాల్గొన్నారు.

మండల ప్రచార కార్యదర్శి గోగినేని కృష్ణ తేజ మారగోని జంగయ్య గౌడ్ పలసం అంజయ్య గౌడ్ సాయి రెడ్డి రామిరెడ్డి శంకరయ్య గౌడ్ చిన్న అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## సివిల్ సప్లై కార్మికులకు పెంచిన రేట్ల జీవో విడుదల చేయాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు గాలయ్య

చౌటుప్పల్,జనవరి 02 (వార్తా వేదిక సూర్య):
సివిల్ సప్లై కార్మికులకు పెంచిన రేట్ల జీవో ను వెంటనే విడుదల చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య డిమాండ్ చేశారు. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో గోదాం ముందు సివిల్ సప్లై హమాలీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి రెండో రోజుకు చేరింది . హమాలీ కార్మికుల సమ్మెకు గాలయ్య సంఘీభావం తెలిపారు.

ఈ ఆయన మాట్లాడుతూ 2024 ఆగస్టు నెలలో సివిల్ సప్లై హమాలీలు రాష్ట్ర కమిషనర్ తో కుదిరిన రేట్ల ఒప్పందం జీవోను విడుదల చేయాలని, క్వింటాలుకు 26 రూపాయల నుండి 29 రూపాయలకు పెరిగిన రేట్లు 2024 జనవరి నెల నుండి అమలు చేస్తూ ఏరియర్స్ తో కల్పి చెల్లించాలని, హమాలి కార్మికులకు, స్వీపర్లకు 10 లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం అమలు చేయాలని, ప్రతి సంవత్సరం బోనస్ ప్రకటించాలని, ప్రతి హమాలి కార్మికుని కుటుంబానికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్, సివిల్ సప్లై హమాలి కార్మికులు పి శంకరయ్య, కే సైదులు, ఏ నరేష్, కే ఈశ్వర్, బి లింగస్వామి, కే మల్లయ్య, కే శ్రీకాంత్, పి లింగస్వామి, కే నరసింహా, కె వెంకటయ్య, బి యాదయ్య స్వామి, ఏ బాబు, శంకరయ్య, సంజీవ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

చౌటుప్పల్,జనవరి 02 (వార్తా వేదిక సూర్య):
భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని గురువారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు తిరుపతి రవీందర్, యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ వంగాల వెంకన్న గౌడ్, నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్ లు కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి ని వారు శాలువాలతో సన్మానించారు.

విలేకరులు కావలెను:
వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాప్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183






## ఏబి బర్ధన్ ఆశయాలను కొనసాగిద్దాం

**- నెల్లికంటి సత్యం సిపిఐ జిల్లా కార్యదర్శి**

**నల్లగొండ టౌన్, జనవరి 2(వార్తా వేదిక సూర్య):** సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి ఏబి వర్ధన్ ఆశయాలకు ముందుకు తీసుకుపోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి అన్నారులి గురువారం రోజున ఏబి. బర్ధన్ 9 వ వర్ధంతి సందర్భంగాలి సిపిఐ జిల్లా కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం మాట్లాడుతూ కార్మిక వర్గం రైతాంగం అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి దేశవ్యాప్తంగా పీడిత ప్రజల పక్షంగా నిలబడి ప్రజా ఉద్యమాలు నిర్వహించిన యోధుడని అన్నారు దేశవ్యాప్తంగా మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా సెక్యులర్ లౌకిక వాదానికి బలమైన సమరశీల పోరాటాలకు నాంది పలికినాడు ఆనాడు బిజెపికి వ్యతిరేకంగా ఏర్పాటైన యూపీఏ గవర్నమెంట్ లో కీలక పాత్ర పోషించి ఉపాధి హామీ అటవీ హక్కు చట్టం అనేక చట్టాల రూపకల్పనకు తమ పాత్ర నిర్వహించిన యోధుడు బర్ధన్ ఆశయాలని. ముందుకు తీసుకుపోదామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ఎల్ శ్రావణ్ కుమార్ జిల్లా కార్యవర్గ సభ్యుడు పబ్బు వీరస్వామి ఏఐఎస్ఎఫ్ నాయకుడు బి వెంకటేష్ ఏఐటిసి నాయకుడు వెంకన్న లెనిన్ అంకులయ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ చెన్నయ్య మృతి బాధాకరం

**- డాక్టర్ జట్టమోని యాదయ్య**

**దేవరకొండ, జనవరి 2(వార్తా వేదిక సూర్య):** కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం నాయకుడు డాక్టర్ చేపూరి చెన్నయ్య బుధవారం సాయంత్రం అకాల మరణం బాధాకరమని కొండమల్లేపల్లి మండల సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు జట్టమోని యాదయ్య అన్నారు. ఈ సందర్భంగా సుశ్రుత గ్రామీణ



వైద్యుల సంఘం కొండమల్లేపల్లి మండలం ఆధ్వర్యంలో చెన్నయ్య ఇంటి వద్ద చెన్నయ్య పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ డాక్టర్లు లు ఏరుకొండ రాము, ఊటుకూరి వేమన్ రెడ్డి, బొడ్డుపల్లి ముత్యాలు, సాల్ రెడ్డి, గిరి వెంకటయ్య గౌడ్,మస్రూర్ ,వినయ్ కుమార్,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చేపూరి చెన్నయ్య మృతి బాధాకరం

**- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**


**దేవరకొండ, జనవరి 2(వార్తా వేదిక సూర్య):** కొండమల్లేపల్లి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి చెన్నయ్య తుది శ్వాస



విడిచిన విషయం తెలుసుకొని గురువారం నాడు కొండమల్లేపల్లి పట్టణంలో వారి స్వగృహంలో చెన్నయ్య భౌతిక దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, భరోసా కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

## బద్దెల అంజయ్యకు ఆర్థిక సహాయం అందజేసిన బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్

**దేవరకొండ, జనవరి 2(వార్తా వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గంలోని నేరేడుగొమ్ము మండలం లోని కాచారాజుపల్లి గ్రామానికి చెందిన బద్దెల అంజయ్య కొన్ని నెలల క్రితం పశువుల కాపలా గా వెళ్తున్న క్రమంలో అమ్రాబాద్ అడవులలో జంతువులూ దాడి చెయ్యడం తో బద్దెల అంజయ్య కి తీవ్ర గాయాలు కావడం తో అంజయ్య నేడు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులూ నేనావత్ కిషన్ నాయక్ని ఆశ్రయించడం తో అంజయ్య కంటి ఆపరేషన్ నిమిత్తం అంజయ్య కు 30,000/- వేల రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు.



# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వ్యవసాయ కార్మికులలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- **రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి**
- **ఉపాధి పనులకు లింక్ లేకుండానే ప్రతి పేద కుటుంబానికి 12000 ఇవ్వాలన్నారు.**
- **వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య**



**దేవరకొండ, జనవరి 2(వార్తా వేదిక సూర్య):** అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా ఉపాధి హామీకి సంబంధం లేకుండా వ్యవసాయ కార్మికులందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గురువారం రోజున కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని పాలశీతల కేంద్రంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ అధ్యక్షతన జరిగింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారి ఐలయ్య పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని వ్యవసాయ కార్మికులందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పిన హామీని వెంటనే అమలు చేయాలని అన్నారు . లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని ముఖ్యంగా భూమిలేని వ్యవసాయ కార్మిక లకు ఉపాధి హామీలో వంద రోజులు పొందిన వారై ఉండాలి ఆధార్ కార్డు భూమి పట్టా పాస్ బుక్ ఆధారంగా 12 వేల రూపాయల పథకానికి ఎంపిక చేయబోతున్నట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి దీని మూలంగా వ్యవసాయ కార్మికుల్లో గందరగోళ పరిస్థితి నెలకొంటుంది ఇలాంటి పరిస్థితుల్లో విధివిధానాలు రూపొందించి స్పష్టమైన ప్రకటన ప్రభుత్వం నుండి, ఇవ్వాలని కోరారు .

ఉపాధి హామీ కి సంబంధం లేకుండా వ్యవసాయ కార్మికులందరికీ 12 రూపాయలు ఇవ్వాలి లబ్ధిదారులను గ్రామసభ ద్వారా ఎంపిక చేయాలని కోరుతున్నాము. లబ్ధిదారులను కుదించే చర్యలకు స్వస్తి చెప్పి రాష్ట్రంలో సుమారు 40 లక్షల మంది భూమిలేని పేదలు ఉన్నారని అందులో కేవలం 10 లక్షల మందికి సరిపోను బడ్జెట్లో 1200 కోట్లు కేటాయించారు మొదటి విడతలు 600 కోట్లు ఇచ్చి రెండో విడతలు మిగిలిన డబ్బు ఇస్తామంటున్నారు మొత్తం లబ్ధిదారులకు ఇస్తే 4800 కోట్లు అవుతుందని ఈ మొత్తం డబ్బును కేటాయించి లబ్ధిదారులకు పరిహారం అందించే విధంగా చూడాలని ఆయన అన్నారు ఉపాధి హామీలో కనీస వేతనాలు అమలు జరగటం లేదు సకాలంలో వేతనాలు చెల్లించడం లేదు పనులు కల్పించడం లేదు పని ప్రదేశాల్లో సౌకర్యాలు లేవు కొత్త జాబ్ కార్డులు ఇవ్వలేదు ఉన్న జాబు కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు ఎక్కువగా ఉండి పని దినాలు తక్కువ పొందుతున్నారు వ్యవసాయంలో యాంత్రికరణ పెరిగింది భూమిలేని పేదలు వలసలు పోతు పనులు చేసుకుని జీవనాన్ని కొనసాగిస్తున్నారని, తెలియజేశారు ఉపాధి హామీ పథకానికి వంద రోజులకు లింకు పెట్టి లబ్ధిదారుల ఎంపిక విధానంలోనే లోబోయిష్టంగా ఉన్నదని ఆధార్ బ్యాంకు అకౌంట్ కు ఆన్లైన్ మాస్టర్ కు లింకు పెట్టి చాలామంది పేదలను పనికి దూరం చేస్తున్న దుస్థితి నెలకొన్నదని విమర్శించారు. అలాగే ఒంటరి మహిళలు వికలాంగుల గ్రూపులకు పని కల్పించడం లేదు ఉపాధి హామీని బలహీనంగా అమలుపరుస్తూ 12 వేల రూపాయలకు లబ్ధిదారుల ఎంపిక లింకు చేయడం అంటేనే లబ్ధిదారులను కుదించడం అని అర్థమవుతుందని ఒంటరి మహిళలకు వికలాంగులను ఈ పథకానికి దూరం చేయడమే ఉపాధి హామీలు యావరేజ్ పని దినాలు 40 రోజులు మాత్రమే ఉన్నాయని పేద వ్యవసాయ కార్మికులందరికీ ఉపాధితో సంబంధం లేకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఉడుగుండ్ల రాములు, జిల్లా కమిటీ సభ్యులు పోలే యాదయ్య, మండలి లక్ష్మమ్మ, వెంకటయ్య కూన్రెడ్డి వెంకటేశ్వర్లు. సిపిఎం మల్లేపల్లి మండల కార్యదర్శి శ్రీనివాస్, సిపిఐ నాయకులు కే చరణ్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామావత్ లక్ష్మణ్ నాయక్ ఐద్వా సంఘం మండల కార్యదర్శి తంగిరాల సైదమ్మ రైతు సంఘం నాయకులు కావాలి కృష్ణయ్య ఆర్ సత్యనారాయణ చారి గిరిజన సంఘం నాయకులు ఎం చందు నాయక్ రాము నాయక్ కొర్ర దినేష్, చరణ్ నాయక్ కెవిపిఎస్ నాయకులు ఏర్పుల సైదులు తదితరులు పాల్గొన్నారు

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని పెద్ద గడియారం సెంటర్లో భారీ మానవహారం

**నల్లగొండ టౌన్, జనవరి 2(వార్తా వేదిక సూర్య):** సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి 24వ రోజుకు చేరింది, ఈ కొత్త సంవత్సరం లోనైనా సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని తమ కుటుంబాలలో కొత్త వెలుగులు నింపాలని తక్షణమే ప్రభుత్వం స్పందించి పే స్కేల్ అమలు చేస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ.. సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని పెద్ద గడియారం సెంటర్లో భారీ మానవ హారం నిర్వహించి అక్కడి నుండి జిల్లా విద్యాశాఖ కార్యాలయం మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు దాదాపు 7 కిలోమీటర్లు శాంతియుత మహార్యాలీ నిర్వహించారు. ఈ సందర్భరగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మొల్గురీ కృష్ణ బొమ్మగాని రాజు మాట్లాడుతూ



. గత 24 రోజులుగా శాంతియుతంగా వివిధ రూపాలలో నిరసన కార్యక్రమాలు చేస్తూ ప్రభుత్వానికి మా యొక్క వేదనను తెలియజేస్తున్నా ప్రభుత్వం స్పందించట్లేదని తక్షణమే విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా సమస్యలు పరిష్కరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కంచర్ల మహేందర్, క్రాంతి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, ఎమ్ నీలాంబరి, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి. సావిత్రి , కోశాధికారి పుష్పలత, సింగం జానకి, సాయిలు , ఉపాధ్యక్షులు వెంకట్, జి వెంకటేశ్వర్లు,ఎర్రమల్ల నాగయ్య, ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు,బంటు రవి, లలిత, కొండయ్య, యాదయ్య, యాట వెంకట్, జి వెంకటేశ్వర్లు,ధార వెంకన్న, శ్రీనివాస్, వి రమేష్, వసంత, సుజాత, నిరంజన్, వెంకటకృష్ణ, నాగయ్య, భిక్షం, బిక్షమా చారి, మొయిజ్ ఖాన్, పరమేశ్,నాగభూషణం చారి, రహీం, పాండు నాయక్, జానయ్యా, చంద్రమౌళి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ పల్లా పర్వత్ రెడ్డి భవన్ దేవరకొండ పట్టణంలో సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఏబీ బర్ధన్ 9వ వర్ధంతి

**దేవరకొండ, జనవరి 2(వార్తా వేదిక సూర్య):** సిపిఐ జాతీయ అగ్రనేత, సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మతోన్మాద గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన కమ్యూనిస్టు ముద్దు బిడ్డ,నిస్వర్థ నాయకులు, తన చివరి శ్వాసవరకు ప్రజా సమస్యలపై నిరంతర పోరాటయోధుడు, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకై యావత్ దేశ వ్యాప్తంగా ఉద్యమాన్ని రగిలించిన అమరజీవి కామ్రేడ్ ఎ. బి బర్ధన్ 9వ వర్ధంతి సందర్భంగా దేవరకొండ కామ్రేడ్ పల్లా పర్వత్‌రెడ్డి భవన్ సిపిఐ కార్యాలయంలో గురువారం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ పల్లా నర్సింహా రెడ్డి ఆయన మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు తీసుకపోవ





దంలో ఏబీ బర్ధన్ ముందుండి పోరాటాలు నడిపినాడు. ఈ కార్యక్ర మంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పల్లా రంగారెడ్డి,వలమల్ల ఆంజనేయులు పట్టణ కార్యదర్శి జూలూరి వెంకట్రాములు, మండల కార్యవర్గ సభ్యులు ఎండి మైనోద్దీన్ కిన్నెర యాదయ్య, నూనె వెంకటేశ్వర్లు,పట్టణ సహాయ కార్య దర్శులు పగిల్లా బుచ్చయ్య, తోటపల్లి నగేష్, నాయకులు అలమోని మల్లయ్య, ఏషామోని మల్లేష్, కందుకూరి శ్రీను, కొండోజు ఆనంద చారి, బొడ్డుపల్లి గెల్వయ్య, రాజ మల్లయ్య, పెరుమాడ్ల లాలయ్య,జక్కా కృష్ణారెడ్డి,శ్రీరామదాసు పాండు, గోరటి శ్రీను,కానుగుల యాదయ్య,టి మధు,బక్కయ్య, జానకి రాములు, టి శ్రీను తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్తలకు బీమా ధీమా

**ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం**

**పార్టీ కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ జనవరి 2 న్యూస్ (వార్తా వేదిక సూర్య):** బీఆర్ఎస్ పార్టీ తమ కార్యకర్తలకు అండగా ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ భరోసా ఇచ్చారు. చింతపల్లి మండలం దైర్యపురి తండాకు రమావత్ కేశవులు చెందిన బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వాన్ని పొందారు. రమావత్ కేశవులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. రమావత్ కేశవులు బీఆర్ఎస్ లో సభ్యత్వాన్ని పొందిన వీరయ్య కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ బాసటగా నిలిచింది.గురువారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి అందిన రూ.2 లక్షల బీమా చెక్కును నామినీ లక్ష్మీకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ దైర్యపురి తండాలో ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ఆయన అన్నారు.ఉద్యమ పార్టీ నుంచి ప్రస్థానం ప్రారంభించి రాజకీయ పార్టీగా మారిన బీఆర్ఎస్ పార్టీ తమ కార్యకర్తలందరికీ అండగా నిలుస్తుందని వారు భరోసా ఇచ్చారు. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించిందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొందిన కార్యకర్తలెవరైనా ప్రమాదవశాత్తు మృతి చెందినట్లైతే నామినికీ రూ.2 లక్షల బీమా చెక్కును బీఆర్ఎస్ పార్టీ అందజేస్తున్నదని అన్నారు.ఈ కార్యక్ర



మంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు దండేటికార్ ప్రసాద్, ఉజ్జయిని రఘురాం రావు,కుంభం శ్రీశైలం, యాదయ్య,గండేటి వెంకటయ్య, రమావత్ బిచ్య నాయక్,మాజీ సర్పంచ్ వాంకుడావత్ బాల్ సింగ్,వాంకుడావత్ చందర్ నాయక్,వాంకుడావత్ బిచ్యు నాయక్, రమావత్ బిచ్యు నాయక్,రమావత్ నాయక్ రాములు, సిమర్ల శ్రీను యాదవ్,దైర్యపురి తండ గ్రామ శాఖ అధ్యక్షులు మెగావత్ కళ్యాణ్ నాయక్,యస్.కే మహ్మద్,సభావత్ రమేష్, రమావత్ శంకర్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జనవరి 3,4 తేదీలలో పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో జరిగే డివైఎఫ్ఐ రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశాలను జయప్రదం చేయండి

**నల్లగొండ టౌన్, జనవరి 2(వార్తా వేదిక సూర్య):** నల్గొండలో గురువారం నిర్వహించిన డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశానికి డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడానికి జనవరి 3,4 తేదీలలో పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగాలు కల్పించడంపై దృష్టి పెట్టాలన్నారు. గత పది సంవత్సరాలుగా నిరుద్యోగం రోజు రోజుకు పెరుగుతుందన్నారు.

స్వయం ఉపాధి కల్పన కోసం రుణాలు మంజూరు



చేయాలన్నారు. అత్యధికంగా యువత కలిగిన దేశం నేడు నిరుద్యోగ సమస్యతో సంక్షోభంలో కొట్టుమిట్టాడు తుందన్నారు. వెంటనే ఖాళీగా ఉన్న ఉద్యోగాలు అన్నిటిని నోటిఫికేషన్ వేసి భర్తీ చేయాలని యువతనంత ఏకం చేసే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు.

బాధ్యతయుతమైన డివైఎఫ్ఐ సంఘంగా యువతను చైతన్యం చేస్తూ డ్రగ్స్, గంజాయి నిర్మూలన కోసం అవగాహన సదస్సులు నిర్వహిస్తుందన్నారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ నల్గొండ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల నరేష్, జిల్లా సహాయ కార్యదర్శి వడ్డగాని మహేష్, నాయకులు రఘువరన్, కార్తీక్, రాము తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## చేపూరి చెన్నయ్య భౌతిక దేహానికి నివాళులర్పించిన టిపిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధార్ రెడ్డి

**దేవరకొండ, జనవరి 2(వార్తా వేదిక సూర్య):**
కొండమల్లేపల్లి పట్టణంలో చెన్నయ్య స్వగృహంలో వారి భౌతిక దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి వారితో పాటు దేవరకొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్ బుడిగే శంకర్ గౌడ్, కైసర్ ఖాన్, కోట్ల జగదీష్ వేమన్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ రాము, అందుగుల లింగయ్య పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సంతోషి మాత 12వ వార్షికోత్సవంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, జనవరి 2(వార్తా వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గంలోని చింతపల్లిమండల పరిధిలోని మాల్ వేంకటేశ్వర్ నగర్ గొడుకొండ్ల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ సంతోషి మాత 12వ వార్షికోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,సంతోషిమాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఆలయ కమిటీ సభ్యులు గురువారం నాడుఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. ఆ తల్లి ఆశీస్సులతో దేవరకొండ ప్రాంత ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్,అంగిరేకుల గోవర్ధన్, అంగిరేకుల గోపాల్,మధ్యాల కృష్ణ,ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మణ్,యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కిరాణం షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, జనవరి 2(వార్తా వేదిక సూర్య):** దేవరకొండ పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనిలో ఏర్పాటు చేసిన శ్రీ శ్రీనివాస కిరణం షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, శ్రీ శ్రీనివాస కిరణం షాప్ ను గురువారం నాడు ప్రారంభించి షాప్ యజమానికి శుభాకాంక్షలు




తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యేని షాప్ యజమాని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివయ్య, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి సాగర్ చౌహాన్,గోవింద్ నాయక్, లచ్చీరాం నాయక్, రవి మున్న తదితరులు పాల్గొన్నారు.

## డోలా హారణం (తోట్టిల) కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ జనవరి 2 న్యూస్ (వార్త వేదిక సూర్య):** దేవరకొండ పట్టణ పరిధిలోని చంద్రన్నా కాలనిలో ఆఫీసు సిబ్బంది అజయ్ కుమార్ మేన అల్లుడి డోలా హరణం (తొట్టిల) కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, చిన్నారిని ఆశీర్వదించి గురువారం శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, నేరడగుమ్ము మండల పార్టీ అధ్యక్షులు లోకసాని కృష్ణయ్య శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్, సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# దొంతం బుచ్చమ్మ మృతి బాధాకరం

### దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, జనవరి 2(వార్తా వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గంలోని చింతపల్లి మండలం వింజమూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంతం సంజీవ రెడ్డి తల్లి దొంతం బుచ్చమ్మ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.

గురువారం వింజమూర్ గ్రామంలో బుచ్చమ్మ కుటుంబ సభ్యులకు మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుచ్చమ్మ ఆత్మకు శాంతి చేకూర్చాలని అన్నారు. బుచ్చమ్మ కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు.





ఈ కార్యక్రమంలో చింతపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఆరెకంటి జంగయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉజ్జయిని రఘురాం రావు కుంభం శ్రీశైలం దండేటికార్ ప్రసాద్ దండేటికార్ మోహన్, వాంకుడావత్ బాల్ సింగ్ రమావత్ బిచ్య నాయక్ చందర్ నాయక్ రమావత్ శంకర్ నాయక్ సిమర్ల కృష్ణ యాదవ్ నిమ్మ శంకరయ్య ఆరెకంటి మురళి,ఆరెకంటి భార్గవ్,ఆరెకంటి కుమార్,కర్నాటి జంగయ్య,కర్నాటి గోపాల్, గజ్జ నీరంజన్, మిడిదొడ్డి యాదయ్య,మిడిదొడ్డి వెంకటయ్య, ఆరెకంటి నర్సింహ్మ,ఏర్పుల సంజీవ, ఎర్పుల సాగర్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పుల్లెముల దశరథ మృతి బాధాకరం

### బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, జనవరి 2(వార్తా వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గంలోని చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామానికి చెందిన పుల్లెముల దశరథ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం కుర్మేడ్ గ్రామంలో పుల్లెముల దశరథ మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశరథ ఆత్మకు శాంతి చేకూర్చాలని అన్నారు. దశరథ కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్మేడ్ మాజీ ఎంపీటీసీ కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్ మల్లాచారి,కొప్పుల శివ రాజా,యాదయ్య ,ఇంద్రకంటి మహేష్ ,ఇమ్రాన్,శేఖర్,వర్కాల శ్రీకాంత్,బొడ్డు శివ,కురుమేటి వెంకటేష్,యాట శంకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ ఎంపీ జన్మదిన సందర్భంగా శ్రీశైల మల్లికార్జున స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు

**మిర్యాలగూడ జనవరి 02(వార్తా వేదిక సూర్య):**
ప్రజా బంధువు కుందూరు జానారెడ్డి గారి తనయులు నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదిన సందర్భంగా శ్రీశైలం శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి...
వారి కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉండాలని వారి పార్లమెంట్ పరిధిలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ రాజకీయాల్లో ఉన్నత స్థానాలకు చేరాలని అలాగే మిర్యాలగూడ నియోజక వర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని దర్శించుకున్నారు..





## జీసస్ సాల్వేషన్ హెూమ్ చర్చ్‌లో నూతన సంవత్సర ప్రత్యేక ప్రార్థనలు

**నల్లగొండ టౌన్, జనవరి 2(వార్తా వేదిక సూర్య):** నార్కట్ పల్లి మండల కేంద్రము లోని జీసస్ సాల్వేషన్ హెూమ్ చర్చ్‌లో నూతన సంవత్సర అభిషేకకూడిక నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్. అబ్రహం. ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఈ కార్యక్రమంలో పాస్టర్. సైదులు పాల్,పాస్టర్.జర్జి , పాస్టర్.ఏసన్నా,పాస్టర్. ఏసుదాస్, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కుటుంబం జైలుకెళ్లక తప్పదు

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు

**జనగాం,జనవరి 2(వార్తా వేదిక సూర్య)**
మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంపై మాజీ మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లు కేసీఆర్ కుటుంబం పెద్దఎత్తున తెలంగాణ వనరులను కొల్లగొట్టి అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. నీతివంతులం.. నిజాయితీపరులమని మాట్లాడుతున్న మీ కుటుంబంపై ఎందుకు ఆరోపణలు వస్తున్నాయని నిలదీశారు. కేసీఆర్ కూతురు ఎమ్మెల్సీ కవిత లిక్కర్ కేసులో ఇరుక్కొని తీహార్ జైలులో ఎన్ని రోజులు ఉందో రాష్ట్ర ప్రజలందరికి తెలుసు. అలాగే ఫార్ములా ఈ కేసులో రేపో మాపో కేసీఆర్ కుమారుడు కేటీఆర్ కూడా జైలుకు వెళ్లబోతున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు కడియం శ్రీహరి. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో కేసీఆర్, హరీష్ రావు అనేక విధాలుగా సాంకేతిక తప్పులు చేశారని



ఆరోపణలు గుప్పించారు. కల్వకుంట్ల కుటుంబం అంతా రేపో మాపో జైలులో ఊచలు లెక్కపెట్టబోతున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. మీరు నిజాయితీపరులు అయితే మీపై ఇన్ని కేసులు ఎందుకు నమోదు అవుతున్నాయని నిలదీశారు. 2014లో కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు ఎన్ని.. ఇప్పుడు ఎన్నో చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పుడు రూ.10 కోట్ల ఆస్తుల లేని మీకు.. ఇప్పుడు వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని.. వందలాది ఎకరాల భూములు ఎలా సంపాదించారని ప్రశ్నించారు. .



## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించారు.. గుంతలు పూడ్చకుండా వదిలేసారు

**నల్లగొండ టౌన్, జనవరి 2(వార్తా వేదిక సూర్య)**
శ్రీనగర్ కాలనీ 19వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించి కాంట్రాక్టర్ గుంతలను పూడ్చకుండా వదిలేయడం వల్ల అటుగా బైక్ పై తన ముగ్గురు కూతుర్లను తన వెంట తీసుకు వెళుతున్న సందర్భంలో ఈ ప్రమాదం జరిగి బైక్ తో పాటు నలుగురు పడిపోయారని స్థానికులు తెలిపారు.ఇదే కాకుండా గుంతలను కూడా అసంపూర్తిగా పూడ్చడం వలన కాలనీలో రోడ్లు మొత్తం అస్తవ్యస్తంగా తయారయ్యాయి. గతంలో సిపిఎం పార్టీ 19 వార్డు కమిటీ ఆధ్వర్యంలో సర్వే కూడా నిర్వహించి కార్యాలయంలో తెలియజేయడం జరిగిందని. ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మునిసిపల్ కమిషనర్ వెంటనే స్పందించి కాంట్రాక్టర్ ద్వారా గుంటలను పూడ్చేందుకు ప్రయత్నం చేయాలని స్థానికులు కోరుతున్నారు.



**చెన్నమనేనిపల్లి గ్రామానికి చెందిన కటి గోవిందు వి ఆర్ ఏ భౌతిక దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన టి పిసిసి సభ్యులు కొండమల్లేపల్లి సిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధార్ రెడ్డి**

- దేవరకొండ జనవరి 2 న్యూస్ (వార్త వేదిక సూర్య):



# సెన్సార్ పూర్తి చేసుకున్న గేమ్ ఛేంజర్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ నటిస్తున్న హై వోల్టేజ్ యాక్షన్ మూవీ గేమ్ ఛేంజర్. తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. కార్తీక్ సుబ్బరాజు కథను అందిస్తున్నాడు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై ఈ సినిమాను దిల్ రాజు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాడు. ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్ మూవీ కోసం మెగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. అభిమానుల ఎదురుచూపులకు బ్రేక్ చేస్తూ.. జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది ఈ చిత్రం. అయితే ఈ సినిమా విడుదలకు ఇంకా 8 రోజులు కూడా లేకపోవడంతో తాజాగా సెన్సార్ పూర్తి చేసుకుంది ఈ చిత్రం. పొలిటికల్ థ్రిల్లర్‌గా రానున్న ఈ సినిమాకు సెన్సార్ బోర్డ్ యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. రన్ టైం విషయానికి వస్తే.. 165.30 నిమిషాల (2:45 గంటలు) రన్‌టైమ్‌తో ఈ సినిమా అలరించడానికి సిద్ధమైంది. మరోవైపు ఈరోజు సాయంత్రం 5 గంటలకు ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు మేకర్స్. ఈ సినిమాలో రామ్ చరణ్ డ్యూయల్ రోల్‌లో నటించబోతున్నాడు. రామ్‌నందన్ అనే యువ ఐఏఎస్ అధికారిగా కనిపించడంతో పాటు, తండ్రి అప్పన్న పాత్రనూ ఆయనే చేశారు. కియరా అద్వాని, అంజలి, సముద్రఖని, సునీల్, శ్రీకాంత్, నాజర్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# అడ్వెంచర్‌కు అంతా సిద్ధం

రాజమౌళి దర్శకత్వంలో మహేష్‌బాబు కథానాయకుడిగా నటించబోతున్న గ్లోబల్ యాక్షన్ అడ్వెంచర్ మూవీ అప్‌డేట్ కోసం దేశవ్యాప్తంగా అభిమానుల్లో ఆసక్తినెలకొని ఉంది. 'ఆర్ఆర్ఆర్' తర్వాత రాజమౌళి డైరెక్ట్ చేస్తున్న సినిమా ఇదే కావడం, ఆయన దర్శకత్వంలో మహేష్‌బాబు తొలిసారి నటిస్తుండటంతో ఈ ప్రాజెక్ట్ హైప్ క్రియేట్ చేస్తున్నది. ఈ సినిమా ఎప్పుడు లాంచ్ అవుతుందోనని అభిమానులు ఉత్సుకతతో ఎదురుచూస్తున్నారు. జనవరిలో పట్టాలెక్కనుందని గతంలోనే వార్తలొచ్చాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం నేడు హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ఈ సినిమాను మొదలుపెడతారని తెలిసింది. అందుకోసం ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయని ఫిల్మ్‌నగర్ వర్గాల్లో వినిపిస్తున్నది. సాధారణంగా ప్రతీ సినిమా ప్రారంభానికి ముందు ప్రెస్‌మీట్ పెట్టి ప్రాజెక్ట్ వివరాలను వెల్లడించడం రాజమౌళి ఆనవాయితీ. మరీ ఈ సినిమా విషయంలో ఆయన అదే పద్ధతి ఫాలో అవుతారో లేదో వేచిచూడాల్సిందే. ఆఫ్రికా అడవుల నేపథ్యంలో యాక్షన్ అడ్వెంచర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. ఈ సినిమా కోసం వెయ్యికోట్ల బడ్జెట్ కేటాయించారని వార్తలొస్తున్నాయి. కీరవాణి సంగీతాన్నందించనున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్.నారాయణ నిర్మించనున్నారు.






# పెళ్లి చేసుకున్న పుట్టబుమ్మ సింగర్

బుట్ట బొమ్మ సాంగ్ ఫేం బాలీవుడ్ సింగర్ అర్మాన్ మాలిక్ పెళ్లి బంధంలోకి అడుగుపెట్టాడు. తన చిరకాల స్నేహితురాలు ఇన్‌ఫ్లుయెన్సర్ ఆష్నా ష్రాఫ్‌ను వివాహం చేసుకున్నాడు. అర్మాన్ మాలిక్ ఆగస్ట్ 2023లో ఆష్నా ష్రాఫ్‌కి ప్రపోజ్ చేశాడు. దీంతో ఆగష్టులోనే ఈ జంట నిశ్చితార్థం జరిగింది. అయితే తాజాగా ఈ జంట పెళ్లి చేసుకున్నట్లు అధికారికంగా ప్రకటించింది. కాగా వీరి పెళ్లికి సంబంధించిన ఫొటోలను ఎక్స్ వేదికగా పంచుకున్నారు అర్మాన్. ఈ పోస్ట్‌కి 'నువ్వు నా ఇల్లు' అంటూ రాసుకొచ్చాడు. అల్లు అర్జున్ నటించిన అలా వైకుంఠపురంలో సినిమాలో బుట్ట బొమ్మ సాంగ్‌తో నేషనల్ వైడ్‌గా పాపులర్ అయ్యాడు అర్మాన్. ఇదే కాకుండా వరుణ్ తేజ్ నటించిన తొలిప్రేమ, నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా తదితర సినిమాలలో పాటలు పాడాడు ఈ బాలీవుడ్ సింగర్.

# ధనుష్ కొత్త సినిమా ఫస్ట్‌లుక్ విడుదల

గతేడాది 'కెప్టెన్ మిల్లర్', 'రాయన్' వంటి సినిమాలతో సూపర్ హిట్‌లను అందుకున్నాడు ధనుష్. రాయన్ సినిమాతో అయితే మెగఫోన్ పట్టి మరోసారి దర్శకుడిగా నిరుపించుకున్నాడు. అయితే ఆయన దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'ఇడ్లీ కడై (ఇడ్లీ కొట్టు)'. ఈ చిత్రంలో ధనుష్ ప్రధాన పాత్రలో నటిస్తూ.. దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను డాన్ పిక్చర్స్ నిర్మిస్తుండగా.. నిత్యమీనన్ కథానాయికగా నటిస్తుంది. అయితే న్యూ ఇయర్ కానుకగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే.. గ్రామీణ నేపథ్యంలో తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమాను సమ్మర్ కానుకగా.. ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. ఈ సినిమాతో పాటు ఇళయరాజా బయోపిక్, శేఖర్ కమ్ముల కుబేరా సినిమాలో నటిస్తున్నాడు ధనుష్.






# దీప్తి జువాంజికి అర్జున అవార్డు

(మొదటి పేజీ తరువాయి)

400 మీటర్ల టీ20 విభాగం ఫైనల్స్‌లో 55.82 సెకన్‌లలో రేస్‌ని కంప్లీట్ చేసి తెలంగాణ యువతి కాంస్య పతకం కొల్లగొట్టింది. తద్వారా పారాలింపిక్స్‌లో ఇంట లెక్చువల్ ఇంపెయిర్మెంట్ విభాగంలో భారత్‌కు తొలి ఒలంపిక్ మెడల్ సాధించిన అథ్లెట్‌గా దీప్తి దీప్తి జివాంజి రికార్డ్ క్రియేట్ చేసింది. దీనికి ముందు జపాన్‌లో జరిగిన వరల్డ్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్‌లోను 400ల మీటర్ల రేస్‌ను 55.07 సెకన్లలో పూర్తి చేసి దీప్తి సరికొత్త చరిత్ర సృష్టించింది. చిన్నప్పటి నుంచి మానసిక ఎదుగుదల సమస్యతో ఇబ్బంది పడ్డ దీప్తి.. ఖమ్మం డిస్ట్రిక్ అథ్లెటిక్ మీట్‌లో కోచ్ నాగపూరి




రమేష్ కంట్లో పడింది. దీప్తి అద్భుత టాలెంట్‌ను గుర్తించిన కోచ్ రమేష్.. ఆమెను హైదరాబాద్‌కి తీసుకొచ్చారు. భారత బ్యాడ్మింటన్ దిగ్గజం పుల్లెల గోపిచంద్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందించి ట్రెయినింగ్ ఇప్పించారు. హైదరాబాద్‌లో మెరుగులు దిద్దుకున్న దీప్తి తన సత్తా ఏంటో ప్రపంచానికి చూపించింది. పారిస్ పారాలింపిక్స్‌లో మెడల్ గెలవడం ద్వారా దీప్తి పేరు తెలంగాణతో పాటు యావత్ దేశవ్యాప్తంగా మోరు మోగిపోయింది. ఈ నేపథ్యంలోనే విశ్వ క్రీడల్లో పతకం సాధించి దేశ జెండాను ప్రపంచ వేదికలపై రెపరెపలాడించిన దీప్తిని కేంద్రం అర్జున అవార్డుతో సత్కరించింది.

## స్పోర్ట్స్ | SPORTS

# నలుగురికి మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలు

(మొదటి పేజీ తరువాయి)

హాకీ విభాగంలో హర్మన్‌ప్రీత్ సింగ్, పారా అథ్లెట్ విభాగంలో ప్రవీణ్ కుమార్, షూటింగ్ విభాగంలో మను బాకర్‌ను ఈ అవార్డులు వరించాయి. అలాగే, 32మందిని అర్జున, ఐదుగురికి ద్రోణాచార్య పురస్కారాలకు ఎంపిక చేశారు. అర్జున పురస్కారాలు దక్కించుకున్నవారిలో 17మంది పారా అథ్లెట్స్ ఉండటం విశేషం. జనవరి 17న ఉదయం 11గంటలకు రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ చేతుల మీదుగా వీరంతా పురస్కారాలను అందుకుంటారని కేంద్ర యువజన వ్యవహా రాలు, క్రీడామంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది.

భారత స్వాతంత్ర్యం వచ్చాక.. ఒకే ఒలింపిక్ గేమ్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి అథ్లెట్‌గా మను బాకర్ ఘనత సాధించింది. 2024 పారిస్ ఒలింపిక్స్ షూటింగ్ వ్యక్తిగత విభాగంతోపాటు మిక్స్‌డ్ డబుల్స్‌లో కాంస్యాలను సొంతం చేసుకుంది. తొలి జాబితాలో ఆమె పేరు లేకపోవడంతో తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. ఇప్పుడు ప్రకటించిన జాబితాలో పేరు ఉండటంతో క్రీడాభిమానులు సంతోషం వ్యక్తం చేశారు.

ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ విజేతగా నిలిచి చరిత్ర సృష్టించిన గుకేశ్‌కు ఖేల్ రత్న అవార్డు వరించింది. ఫైనల్‌లో చైనా ప్లేయర్‌పై అద్భుత విజయంతో ఛాంపియన్‌గా నిలిచాడు. ఒలింపిక్స్‌లో వరుసగా భారత్ రెండో పతకం సాధించడంలో హాకీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ కీలక పాత్ర పోషించాడు.

పారాలింపిక్స్‌లో ప్రవీణ్ కుమార్ హై జంప్ విభాగంలో బంగారు పతకం సాధించాడు. ఇక అర్జున అవార్డులు దక్కిన వారిలో ఇద్దరు తెలుగు అమ్మాయిలు ఉన్నారు. జ్యోతి యర్రాజి (అథ్లెటిక్స్), దీప్తి జువ్వాంజి ఉన్నారు. ఇక మిగిలిన వారిలో అన్ను రాణి (అథ్లెటిక్స్), నీతు (బాక్సింగ్), స్వీటీ బురా (బాక్సింగ్), అవంతిక అగర్వాల్ (చెస్), సలీమా (హాకీ), అభిషేక్ (హాకీ), సంజయ్ (హాకీ), జర్మన్‌ప్రీత్ సింగ్ (హాకీ), సుఖ్‌జీత్ సింగ్ (హాకీ)

స్వప్నిల్ సురేష్ కుసాలే (షూటింగ్), సరబ్‌జోత్ సింగ్ (షూటింగ్), అభయ్ సింగ్ (స్క్వాష్), సజన్ ప్రకాశ్ (స్విమ్మింగ్),అమన్ (రెజ్లింగ్),రాకేశ్ కుమార్ (పారా ఆర్చర్),ప్రీతి పాల్ (పారా అథ్లెటిక్స్),అజీత్‌సింగ్ (పారా అథ్లెటిక్స్),సచిన్ సర్జేరావు ఖిలారి (పారా అథ్లెటిక్స్),ప్రణవ్‌సూర్మ (పారా అథ్లెటిక్స్),హెచ్. హోకాటో సీమ(పారా అథ్లెటిక్స్), సిమ్రాన్ (పారా అథ్లెటిక్స్), నవ్‌దీప్ (పారా అథ్లెటిక్స్), నితీశ్ కుమార్ (పారా బ్యాడ్మింటన్), తులసీమతి మురుగేశన్ (పారా బ్యాడ్మింటన్), నిత్య శ్రీ సుమతి శివన్ (పారా బ్యాడ్మింటన్)

మనీశా రాం దాస్ (పారా బ్యాడ్మింటన్), కపిల్ పర్మార్ (పారా జుడో),మోనా అగర్వాల్ (పారా షూటింగ్)

రుబినా ఫ్రాన్సిస్ (పారా షూటింగ్), అర్జున అవార్డ్స్ (లైఫ్‌టైమ్), సుచా సింగ్ (అథ్లెటిక్స్), మురళీకాంత్ రాజారాం పెట్కర్ (పారా స్విమ్మింగ్) ఉన్నారు. ఇక ద్రోణాచార్య అవార్డులు (కోచ్‌లు) దక్కించుకున్న వారిలో సుభాష్ రాణా (పారా షూటింగ్), దీపాలీ దేశ్‌పాండే (షూటింగ్), సందీప్ సంగ్వాన్ (హాకీ), లైఫ్‌టైం కేటగిరీలో.. మురళీధరన్ (బ్యాడ్మింటన్), అర్మాండో ఆగ్నెలో కొలాకో (ఫుట్‌బాల్) ఉన్నారు.

# తెలంగాణలో క్రీడాకారులకు ప్రోత్సాహం

(మొదటి పేజీ తరువాయి)

ప్రోత్సహించాలనే ప్రజా ప్రభుత్వ స్పోర్ట్స్ పాలసీలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి దీప్తికి రూ.1 కోటి నగదు బహుమతితో పాటు గ్రూప్-2 స్థాయి ప్రభుత్వ ఉద్యోగం, వరంగల్‌లో 500 గజాల స్థలం కేటాయించిన విషయం తెలిసిందే. తెలంగాణ యువ క్రీడాకారులు మరింతగా రాణించాలని, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, రాష్ట్ర వ్యాప్తంగా నిర్మితం కానున్న స్పోర్ట్స్ కాంప్లెక్సులు అందుకు దోహదపడతాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే, క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డుకు ఎంపికైన గుకేష్ (చెస్), హర్మన్ ప్రీత్ సింగ్ (హాకీ), ప్రవీణ్ కుమార్ (ప్యారా అథ్లెటిక్స్), మను బాకర్ (షూటింగ్)లకు సైతం సీఎం రేవంత్ కంగ్రాట్స్ చెప్పారు. వీరితో పాటు 2024కు సంబంధించి వివిధ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అర్జున, ద్రోణాచార్య అవార్డులకు ఎంపికైన క్రీడాకారులు, కోచ్‌లకు కూడా రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.

# 450 కోట్ల రూపాయల భారీ స్కాం..

## శుభ్‌మన్ గిల్,మరో ముగ్గురు క్రికెటర్లకు సీఐడీ సమన్లు





క్రికెట్ ప్రపంచంలో సంచలనం.. నలుగురు భారత క్రికెట్ ఆటగాళ్లకు గుజరాత్ రాష్ట్ర సీఐడీ క్రైం బ్రాంచ్ నోటీసులు పంపించింది. శుభమన్ గిల్, సాయి సుదర్శన్, రాహుల్ తెవాటియా, మోహిత్ శర్మ ఈ నోటీసులు అందుకున్నవారు. వీరికి నోటీసులు అందజేయడానికి కారణం 450 కోట్ల రూపాయల భారీ స్కాంలో వీరి పాత్ర ఉందని భావించటమే. భూపేంద్రసింగ్ అనే వ్యక్తి భారతదేశంలో పోంజీ స్కీమ్ నిర్వహణకు పేరుగాంచాడు. అతనికి బీజెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అనే కంపెనీ ఉంది. గుజరాత్ రాష్ట్రంలో 2020 నుంచి 2024 మధ్య కాలంలో అతను 17 కార్యాలయాలను ప్రారంభించి, "లక్ష పెట్టుబడికి మూడు లక్షల లాభం" అని చెప్పి 11 వేల మందినుంచి 450 కోట్లు సేకరించాడు.అయితే ఆ తర్వాత కంపెనీలు మూసివేసి తప్పించుకున్నాడు. ఈ కేసులోనే నలుగురు క్రికెటర్లకు నోటీసులు జారీ చేశారు. ఈ కేసులో భూపేంద్రసింగ్ ను విచారించగా, నలుగురు క్రికెటర్లు ఈ స్కీమ్‌లో పెట్టుబడులు పెట్టినట్లు బయటపడింది. శుభ్ మన్ గిల్: రూ. 1.95 కోట్లు పెట్టుబడి పెట్టారు. మోహిత్ శర్మ: రూ. 50 లక్షలు పెట్టుబడి పెట్టారు. సాయి సుదర్శన్: రూ. 45 లక్షలు పెట్టారు. రాహుల్ తెవాటియా: సుమారు రూ. 1 కోటి పెట్టుబడి పెట్టినట్లు సమాచారం. గుజరాత్ సీఐడీ అధికారికంగా శుభ్ మన్ గిల్ పెట్టుబడి మొత్తాన్ని వెల్లడించగా, మిగతా క్రికెటర్ల వివరాలను ఇంకా ప్రకటించలేదు. ఈ స్కీమ్ కింద వసూలు చేసిన 450 కోట్ల రూపాయలతో భూపేంద్రసింగ్ ఇళ్లు, స్థలాలు, భూములను కొనుగోలు చేశారని పోలీసులు చెబుతున్నారు. క్రికెటర్లు ఈ స్కీమ్‌లో పెట్టుబడి పెట్టడంతో, అది ఒక ఆమోదయోగ్యమైన ప్రణాళికగా కనిపించి, మరింత మంది ఆ ఫిర్యాదులలో భాగమయ్యారని విచారణలో తేలింది. క్రికెటర్ల పేరు వాడుకొని ప్రజలను ఆకర్షించినట్లు పోలీసులు చెబుతున్నారు. భూపేంద్రసింగ్ కంపెనీలో పెట్టుబడి పెట్టిన ప్రజలు చివరికి మోసపోయి, పెట్టిన మొత్తాన్ని కూడా తిరిగి పొందలేకపోయారని అంటున్నారు. ప్రస్తుతం భూపేంద్రసింగ్ పోలీస్ కస్టడీలో ఉన్నాడు. అతని వద్ద నుంచి వచ్చిన సమాచారం ఆధారంగా నలుగురు క్రికెటర్లకు నోటీసులు పంపారు. శుభ్ మన్ గిల్ ప్రస్తుతం ఆస్ట్రేలియా టూర్‌లో ఉండగా, భారత్‌కు వచ్చిన వెంటనే విచారణకు హాజరవుతారని భావిస్తున్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**